


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1


చితక్కొట్టిన కోహ్లీ, పడిక్కల్ -గుజరాత్‌కు తప్పని ఓటమి




సంపుటి : 14 | సంచిక : 118 | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 28-04-2026 | పేజీలు :12 | వెల :03/-


## దేశాభివృద్ధికి విద్యుత్తు ప్రాధాన్యత కీలకం

## -కర్ణాటక మంత్రి కే.జె. జార్జ్







**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** గ్రీన్కో సంస్థ ఆహ్వానం మేరకు తమ బృందం ఈ పంప్డ్ స్టోరేజ్ స్టేషన్‌ను పరిశీలించిందని, ఇంతటి భారీ ప్రాజెక్టును నిర్మించిన సంస్థ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఒక పవర్ ప్రాజెక్టును నెలకొల్పడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు అటవీ శాఖ వంటి పలు విభాగాల నుంచి అనుమతులు పొందడం సవాలుతో కూడుకున్న పని అని, వాటన్నింటినీ అధిగమించి ఈ ప్రాజెక్టును విజయవంతంగా నిర్మించారని తెలిపారు. కర్ణాటకలోనూ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు: భవిష్యత్తు విద్యుత్ అవసరాల దృష్ట్యా కర్ణాటకలో కూడా పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ కేంద్రాల ఏర్పాటుపై దృష్టి సారించినట్లు మంత్రి వెల్లడించారు. ప్రస్తుతం కర్ణాటకలో విద్యుత్ సమస్య లేకుండా ఉత్పత్తి జరుగుతోందని చెప్పారు. కేవలం 125 ఎకరాల విస్తీర్ణంలో 3000 మెగావాట్ల సామర్థ్యంతో శరావతి వద్ద పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయని, అది త్వరలోనే అందుబాటులోకి వస్తుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తిని 30 శాతానికి తగ్గించి, భవిష్యత్తులో పూర్తిగా నిలిపివేయాలని నిర్ణయించినట్లు మంత్రి స్పష్టం చేశారు. దేశాభివృద్ధిలో గ్రీన్కో పాత్ర: కేవలం ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా రాజస్థాన్, గుజరాత్, కర్ణాటక వంటి రాష్ట్రాలలో కూడా విద్యుత్ ప్రాజెక్టులు నెలకొల్పి గ్రీన్కో సంస్థ దేశాభివృద్ధికి ఎంతో తోడ్పడుతోందని జోసెఫ్ జార్జ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక రెన్యువల్ ఎనర్జీ చైర్మన్ రాజె గౌడ, ఎనర్జీ సెక్రటరీ గౌరవ్ గుప్తా, గ్రీన్కో ఎండి చలమలశెట్టి అనిల్, ప్రతినిధి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**దేశాభివృద్ధికి విద్యుత్తు ప్రాధాన్యత కీలకం: కర్ణాటక మంత్రి కే.జె. జార్జ్**

**పిన్నాపురం గ్రీన్కో ప్రాజెక్టును సందర్శించిన కర్ణాటక బృందం**

**ప్రపంచంలోనే అతిపెద్ద పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుగా ప్రశంస**

ఏ దేశమైనా లేదా ఏ ప్రాంతమైనా అభివృద్ధి చెందాలంటే అది విద్యుత్ లభ్యతపైనే ఆధారపడి ఉంటుందని కర్ణాటక రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి కేలచంద్ర జోసెఫ్ జార్జ్ (కే.జె. జార్జ్) పేర్కొన్నారు. సోమవారం ఉదయం కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం పిన్నాపురం గ్రామంలోని గ్రీన్కో సంస్థ ఏర్పాటు చేసిన 'ఇంటెగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్లాంట్'ను ఆయన తన బృందంతో కలిసి సందర్శించారు. ప్రాజెక్టు విశేషాలను పరిశీలించిన అనంతరం గ్రీన్కో కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.అద్భుతమైన ప్రాజెక్టు గ్రీన్కోపై ప్రశంసలు: పిన్నాపురంలోని ఈ సమీకృత పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టు ప్రపంచంలోనే అతిపెద్దదని, విద్యుత్ ఉత్పత్తిలో ఇది అత్యంత ప్రత్యేకమైనదని మంత్రి కొనియాడారు.

## ఏయూ అంటే వందేళ్ల చరిత్ర -మంత్రి లోకేశ్



విశాఖపట్నం: ఆంధ్ర యూనివర్సిటీ అంటే పేరు కాదని వందేళ్ల చరిత్రని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వమే తెలుగువారు పోరాడి తెచ్చుకున్న విశ్వవిద్యాలయం ఏయూ అని లోకేశ్ పేర్కొన్నారు. ఆంధ్ర యూనివర్సిటీ అంటే పేరు కాదని వందేళ్ల చరిత్రని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వమే తెలుగువారు పోరాడి తెచ్చుకున్న విశ్వవిద్యాలయం ఏయూ అని లోకేశ్ పేర్కొన్నారు. ఏయూ అంటే ఒక ఎమోషన్ అని.. తానిక్కడ చదువుకుని ఉంటే బాగుండేదని అనిపిస్తోందన్నారు. విశాఖలో ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో విద్యార్థులను ఉద్దేశించి మంత్రి లోకేశ్ ప్రసంగించారు.

## పెట్రోలు, డీజిల్ కొరత లేదు



పెట్రోలు, డీజిల్ కొరత లేదని, సామాజిక మాధ్యమాల్లో వస్తున్న పుకార్లను నమ్మవద్దని కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ తుహిన్‌సిన్హా అన్నారు. వీరితోపాటు జాయింట్ కలెక్టర్ శౌర్యమాన్ పటేల్ సోమవారం జలగలమదుం జంక్షన్‌లోని పెట్రోల్ బంకును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ మాట్లాడుతూ, జిల్లా అవసరాలకు సరిపడ పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నాయన్నారు. పెట్రోలు, డీజిల్ కొరత లేదని, సామాజిక మాధ్యమాల్లో వస్తున్న పుకార్లను నమ్మవద్దని కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ తుహిన్‌సిన్హా అన్నారు. వీరితోపాటు జాయింట్ కలెక్టర్ శౌర్యమాన్ పటేల్ సోమవారం జలగలమదుం జంక్షన్‌లోని పెట్రోల్ బంకును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ మాట్లాడుతూ, జిల్లా అవసరాలకు సరిపడ పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నాయన్నారు.

## ఇరాన్ తీరుతో యూఎస్‌కు అవమానాలు



ఇరాన్ తీరుతో అమెరికాకు అవమానాలు ఎదురవుతున్నాయని జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడ్రిక్ మెర్జ్ అభిప్రాయపడ్డారు. చర్చల్లో ఇరాన్ చాలా చాకచక్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. ఇరాన్ తీరుతో అమెరికాకు అవమానాలు ఎదురవుతున్నాయని జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడ్రిక్ మెర్జ్ అన్నారు. చర్చల కోసం పాక్‌కు వెళ్లిన యూఎస్ నేతలు ఇరాన్ వల్ల ఎలాంటి ఫలితం లేకుండా వెనుదిరగాల్సి వచ్చిందని అన్నారు. ఇరాన్ యుద్ధం నుంచి బయటపడేందుకు అమెరికా వ్యూహం ఏమిటో కూడా తనకు తెలియదని అన్నారు.

## కోడి కత్తి కేసులో జగన్ పిటిషన్‌పై విచారణ వాయిదా



అమరావతి, ఏప్రిల్ 27: విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్‌లో తనపై జరిగిన కోడికత్తి దాడి కేసులో లోతైన దర్యాప్తు జరపాలంటూ వైసీపీ అధినేత వైఎస్ జగన్ వేసిన పిటిషన్‌పై ఏపీ హైకోర్టు సోమవారం విచారించింది. దీనిపై సందేహాలు నివృత్తి చేసుకునేందుకు విచారణను మే 6వ తేదీకి ఏపీ హైకోర్టు వాయిదా వేసింది. ఈ పిటిషన్ విచారణ సందర్భంగా కోర్టులో సుదీర్ఘ వాదనలు జరిగాయి. అనంతరం ఈ కేసును మే 6వ తేదీకి వాయిదా వేసింది. వైఎస్ జగన్ తరఫున సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి తన వాదనలు వినిపించారు. ఎన్ఐఏ విస్తృత కుట్రకోణంలో దర్యాప్తు సాగించలేదని వాదనలు వినిపించారు. కేరళ హైకోర్టు తీర్పు ప్రకారం.. ఈ వ్యాజ్యం డివిజన్ బెంచ్ ముందుకు విచారణకు రావాల్సి ఉందని అడిషనల్ సోలిసిటర్ జనరల్ చల్లా ధనుంజయ.. తన వాదనలు వినిపించారు.

## ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ చెల్లింపులు ప్రారంభం



అమరావతి, ఏప్రిల్27: ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ( ఆరోగ్య శ్రీ) అనుబంధ ప్రైవేటు ఆసుపత్రులకు బకాయిల చెల్లింపును ప్రభుత్వం ప్రారంభించింది. ఒప్పందానికి అనుగుణంగా 25 ఆసుపత్రులకు రూ.62 కోట్లు చెల్లించింది. అందుకు సంబంధించిన నివేదికను సోమవారం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌కు అధికారులు అందజేశారు. ప్రత్యేక పోర్టల్ ద్వారా ఇప్పటి వరకు 323 ఆసుపత్రుల యాజమాన్యం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నాయి. బిల్ డిస్కౌంటింగ్ అగ్రిమెంట్ విధానంలో రూ. వెయ్యి కోట్లు జమ చేసేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. ఆరోగ్య శ్రీ సేవల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం తమకు రూ.3 వేల కోట్ల బకాయి ఉందని ఈ ఏడాది మార్చిలో ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యం ఆందోళన వ్యక్తం చేశాయి. ఇవి చెల్లించకుంటే.. ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ సేవలు నిలిపివేస్తామని ప్రకటించాయి. ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఎన్టీఆర్ వైద్య సేవలను ప్రభుత్వం వెంటనే రంగంలోకి దిగి.. ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యంతో చర్చలు జరిపింది.

## నిబంధనలు హుష్ కాకి

**మదనపల్లె టౌన్, ఏప్రిల్ 26**



ఇష్టారాజ్యంగా మద్యం దుకాణాల నిర్వహణ ఉదయం 7 నుంచి రాత్రి 11 గంటల వరకు ఓపెన్ రాత్రి 11 గంటలు దాటినా ఓ మద్యం దుకాణం పర్మిట్ రూమ్‌లో మద్యం తాగుతున్న మందుబాబులు. ప్రభుత్వ మద్యం దుకాణాల నిర్వాహకులు కచ్చితంగా నిబంధనలు పాటిస్తామని లైసెన్సులు పొందినప్పుడే ఎక్సైజ్ అధికారులకు అగ్రిమెంట్ రాసిచ్చారు. క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు విరుద్ధంగా కనిపిస్తోంది. అన్నమయ్య జిల్లాలో 111 మద్యం దుకాణాలకు 2024లో లైసెన్సులు మంజూరు చేశారు. కచ్చితంగా సమయపాలన పాటించాలని, బెల్టు దుకాణాలకు మద్యం విక్రయించరాదని, ఎమ్మార్పీకే మద్యం విక్రయించాలని, కల్తీ చేయరాదని, మైనర్లకు విక్రయించరాదని నిబంధనలు విధించారు. ఉదయం 10గంటలకు తెరచి, రాత్రి 10 గంటలకు మూసివేయాలి. క్షేత్రస్థాయిలో ఇందులో ఏ ఒక్క నిబంధన కూడా అమలు కావడం లేదు.ఉదయం 7 గంటలకే మద్యం దుకాణాల పక్కన చిన్న బంకుల్లో మద్యం ఉంచి విక్రస్తున్నారు. రాత్రిపూట దాదాపు 80శాతం దుకాణాలు 11 గంటల వరకు తెరచి ఉంచి మద్యం విక్రయిస్తున్నారు. దీంతో మందుబాబులు మద్యం తాగి గొడవలకు దిగుతున్నారు. మదనపల్లెలో ఇటీవల మద్యం దుకాణాల వద్ద రెండుసార్లు హత్యాయత్నాలు జరిగాయి.




# మసీదులో కృంగిన టెంకాయ చెట్టు

**-విద్యుత్ సరఫరాలో అంతరాయం**

**బండి ఆత్మకూరు పల్లెవె లుగు ఏప్రిల్ 27:**



బండి ఆత్మకూరులో కొత్త కొట్టాల లోని మదీనా మసీదులోని టెంకాయ చెట్టు ఆదివారం రాత్రి కరెంటు తీగలపై కృంగిపోయింది. రాత్రి 11:40 గంటల ప్రాంతంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. ఈ కారణంగా అర్ధాంతరంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. నాలుగు రోజుల క్రితం ఓవర్ లోడ్ పేరుతో మూడు గంటల పాటు విద్యుత్ సరఫరా రాత్రిపూట నిలిచిపోవడంతో, ఆదివారం రాత్రి కూడా ఇదేవిధంగా సరఫరాను నిలిపివేశారని వినియోగదారులు బెంబేలెత్తి పోయారు. అయితే ఆదివారం రాత్రి ఈ సంఘటన తెలిసిన వెంటనే బండి ఆత్మకూరు పార్నపల్లె గ్రామాలకు చెందిన విద్యుత్తు లైన్మెన్లు వెంకటయ్య శ్రీనివాసులు, సచివాలయ హెల్పర్ వెంకట శేషయ్య, సాయి తదితరులు రాత్రికి రాత్రి సంఘటన స్థలానికి చేరుకున్నారు. విద్యుత్ వైర్లపై పడిన టెంకాయ చెట్టును తొలగించేందుకు ప్రయత్నాలు చేశారు. కోత మిషన్ లను తెప్పించి టెంకాయ చెట్టును తొలగించి వేశారు. టెంకాయ చెట్టును తొలగించేందుకు విద్యుత్ సిబ్బందికి మూడు గంటల సమయం పట్టింది. తర్వాత విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. విద్యుత్ శాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకొని సరఫరాను పునరుద్ధరించినందుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. అయితే ఈ విషయంపై సంబంధిత విద్యుత్ ట్రాన్స్కో అధికారి స్పందించకపోవడం విచారకరం.

# ఆధ్యాత్మిక శోభతో పులకించిన పసురపాడు









**ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి**

**పసులపాడులో ఘనంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన..**

**వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్న మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి. గోస్పాడు మండలం పసులపాడులో భక్తి ప్రపత్తుల నడుమ విగ్రహ ప్రతిష్ట: భారీగా తరలివచ్చిన భక్తులు .**

**పల్లె వెలుగు గోస్పాడు.**

నంద్యాల జిల్లా గోస్పాడు మండలంలోని పసులపాడు గ్రామం ఆధ్యాత్మిక చైతన్యంతో విరాజిల్లింది. గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టా మహోత్సవం భక్తిశ్రద్ధల నడుమ అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో నంద్యాల మాజీ శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పసులపాడు గ్రామానికి చేరుకున్న శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డికి వేద పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. గ్రామ ప్రజలు, వైఎస్ఆర్సిపి నాయకులు పెద్ద ఎత్తున ఆహ్వానం పలికారు. అనంతరం స్వామి వారి విగ్రహ ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, లోక కల్యాణం కోసం నిర్వహించిన ప్రత్యేక పూజలు మరియు హోమాల్లో పాలుపంచుకున్నారు. వేద పండితులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు పలికారు. ఈ కార్యక్రమంలో శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి తో పాటు వైఎస్ఆర్సిపి శ్రీశైల నియోజకవర్గ పరిశీలకుడు పి.పి. మధుసూదన్ రెడ్డి, నంద్యాల జిల్లా వైసిపి ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్ పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొబ్బేటి దామోదర్ రెడ్డి, ప్రసాద్ యాదవ్, భక్తవత్సల రెడ్డి, పుల్లయ్య యాదవ్, శేషి రెడ్డి, చిన్న వెంకటసుబ్బారెడ్డిలతో పాటు గ్రామ పెద్దలు, మహిళలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. హనుమ నామస్మరణతో పసులపాడు పురవీధులు మారుమోగాయి.

# ఏ కోడూరులో ఎక్స్ రే హ్యాండ్ సెట్ ప్రోగ్రాం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 27:**

బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఏ కోడూరు గ్రామంలో సోమవారం మొబైల్ హ్యాండ్సెట్ ప్రోగ్రామ్ ను నిర్వహించారు. 14 సంవత్సరం వయసు పైబడిన స్త్రీ,పురుషులకు రెండు వారాలకు మించి దగ్గు, ఆయాసం, ఆకలి మందగించడం,బరువు తగ్గడం, తగ్గినప్పుడు గళ్ళలో రక్తం పడటం వంటి లక్షణాలు కలిగిన వారందరికీ గ్రామంలో ఎక్స్ రే తీయించారు. ఈ అవకాశాన్ని స్త్రీపురుషులతోపాటు గ్రామ ప్రజలందరూ చక్కగా వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సబిత, ఎస్ టి ఎస్ రాజు, ఎమ్మెల్యే హెచ్ పి హైమావతి, ఏఎన్ఎం విజయమ్మ తో పాటు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్ కొరత లేదు -ఆందోళన వద్దు





**బంకుల్లో కలెక్టర్, ఎస్పీల ఆకస్మిక తనిఖీ**

**నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు: జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదని, వాహనదారులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి మరియు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ స్పష్టం చేశారు. సోమవారం నగరంలోని భూపాల్ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న నారాయణమూర్తి పెట్రోల్ బంక్, అమ్మ హాస్పిటల్ వద్ద ఉన్న రిలయన్స్ బంక్ మరియు గుత్తి పెట్రోల్ బంకులను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మొత్తం 166 పెట్రోల్ బంకులను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. నిల్వలు మరియు సరఫరా వివరాలను పర్యవేక్షించేందుకు ప్రతి బంక్ వద్ద విఆర్ఓ లను నియమించినట్లు పేర్కొన్నారు. అధికారుల కీలక ఆదేశాలు మరియు చర్యలు: క్యాన్లలో విక్రయాలు నిషిద్ధం: పెట్రోల్ బంకులకు క్యాన్లు, డబ్బాలు లేదా బ్యారెల్స్ పట్టుకొచ్చే వారికి ఇంధనం విక్రయించకూడదని యాజమాన్యాలను కలెక్టర్ ఆదేశించారు. కేసుల నమోదు: నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఇప్పటివరకు 15 కేసులు నమోదు చేశామని, సుమారు 150 లీటర్ల డీజిల్, 200 లీటర్ల పెట్రోల్‌ను సీజ్ చేసినట్లు వెల్లడించారు. అదనపు నిల్వలు: ఆయిల్ కంపెనీలతో మాట్లాడటం జరిగిందని, సాయంత్రం నాటికి జిల్లాకు అదనంగా 95 నుండి 100 లోడ్ల ఇంధనం అందుబాటులోకి వస్తుందని, తద్వారా పరిస్థితి పూర్తిగా అదుపులోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. భద్రతపై ఎస్పీ భరోసా: జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ.. బంకుల వద్ద రద్దీని నియంత్రించడానికి మరియు క్యూ లైన్లను క్రమబద్ధీకరించడానికి అవసరమైన పోలీసు సిబ్బందిని ఇప్పటికే మోహరించామని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

"వాహనదారులు పానిక్ బయింగ్ (అవసరానికి మించి కొనుగోలు చేయడం) చేయవద్దు. పరిస్థితి చక్కబడే వరకు అధికారులకు సహకరించాలి."

డా. ఏ.సిరి, జిల్లా కలెక్టర్ ఈ తనిఖీల్లో డీఎస్ఓ రాజా రఘువీర్, సివిల్ సప్లైస్ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గీతామందిరంలో నాలుగు రోజులు తి.తి.దే. ధార్మిక కార్యక్రమాలు

**- డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే**

**ఎమ్మిగనూరు. ఏప్రిల్ 27 (పల్లె వెలుగు ):**



ఎమ్మిగనూరు లోని గీతా మందిరం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 28 మంగళవారం నుండి మే1వ తేదీ శుక్రవారం వరకు ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి గుంటూరు జిల్లా, నంబూరు కాళీవనాశ్రమం సుప్రసిద్ధ పురాణ ప్రబోధకులు, మధుర వాచస్పతి శ్రీనివాస రామానుజదాసుచే ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు, శుక్రవారం ఉదయం 10 గంటలకు గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు, మే నెల 2వ తేదీ శనివారం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నందు సాయంత్రం 6-00 గంటల నుండి భజన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను స్థానిక గీతా మందిరం కార్యదర్శి యం. ఉరుకుందప్ప ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బి.మంజునాథ్, బి సతీశ్, జె ఉదయ్, కె. రంగముని, టి. బసవరాజు, టి. లింగప్ప, బి. కార్తీక్, కె. శివ కుమార్, బి. గిడ్డయ్య, యం.ఉరుకుందప్ప, సి వీరభద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

# కళారాధన ఉచిత లలిత కళల శిక్షణా శిబిరం

**25 వ సంవత్సరం "కళా సాధన" పేరిట ఉచిత శిక్షణ శిబిరాలు**

**మే 1వ తేదీ నుండి జూన్ 2వ తేదీ వరకు.**

**జూన్ ,2 వ తేదీన శిక్షణ పొందిన వారిచే ముగింపు ఉత్సవంలో ప్రదర్శనలు.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**




కళారాధన సాంస్కృతిక సంస్థ, నంద్యాల ఆధ్వర్యంలో గత 24 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉచిత లలిత కళలు,క్రీడల వేసవి శిక్షణ శిబిరం ఈ సంవత్సరం మే ఒకటవ తేదీ నుండి జూన్ 2 వ తేదీ వరకు "కళా సాధన -2026" పేరిట నంద్యాల కే.ఎన్.ఎం. మున్సిపల్ స్కూల్ ఆవరణలో నిర్వహించడం జరుగుతుంది. ఈ శిక్షణ శిబిరం లో శాస్త్రీయ నృత్యం,ఆధునిక నృత్యం, శాస్త్రీయ సంగీతం, లలిత సంగీతం ,వాద్యసంగీతంలో టార్,కీబోర్డ్,మిమిక్రీ,వెంట్రిలాక్విజం,చిత్రలేఖనం,చక్కటి చేతివ్రాత ,హస్తకళలు,ఫ్యాబ్రిక్ పెయింటింగ్,పద్య పఠనం, సంస్కృత శ్లోకాలు,కవితా గానం,కవితా రచన, చదరంగం,కరాటే, టైక్వాండో, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలలో 25 మంది కోచ్ లతో శిక్షణా శిబిరాలు నిర్వహించడం జరుగుతాయని కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రవి కృష్ణ,ప్రోగ్రాం కోఆర్డినేటర్ రంగనాథ్, కార్య నిర్వాహక కార్యదర్శులు రవి ప్రకాష్, అన్నెం శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ రెండవ తేదీన ముగింపు ఉత్సవం లో శిక్షణ పొందిన బాలబాలికల చేత ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, శిబిరంలో పాల్గొన్న వారికి ప్రశంసా పత్రం అందజేస్తామని తెలిపారు. శిబిరంలో శిక్షణ పొందడానికి, ముగింపు ఉత్సవంలో ప్రదర్శనలు ఇవ్వడానికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. వేసవి సెలవులను బాలలు, యువత సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరారు. కళలు, క్రీడలు బాలల మానసిక, వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని అన్నారు. కళారాధన కార్య నిర్వాహక కార్యదర్శులు రవి ప్రకాష్,అన్నెం శ్రీనివాసరెడ్డి, రంగనాథ్ ల పర్యవేక్షణలో కోచ్ లు కళ్యాణి, లలితా సరస్వతి, సుభాషిని,రజాక్, సుదర్శనం, బాలకృష్ణ, నాగేంద్ర, రాజేంద్ర, శివకుమార్, సతీష్ ,మధు, రాజా ,ఆది, తరుణ్, సీతారాం, రాజ్ కుమార్, సత్యనారాయణ, శిబిరంలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఇతర వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు:8142962974,7989627760,6300715927

# ప్రజా ఫిర్యాదులను నాణ్యతతో, వేగవంతంగా పరిష్కరించండి





**'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి ఆదేశం**

**అధికారుల లాగిన్‌లో ఒక్క అర్జీ కూడా పెండింగ్‌లో ఉండకూడదు**

**గడువులోగా పరిష్కరించి, బాధితుల్లో నమ్మకం నింపాలి**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

ప్రజల నుంచి అందే ఫిర్యాదులను అత్యంత నాణ్యతతో, గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి స్వయంగా వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ కీలక ఆదేశాలు జారీ చేశారు: పెండింగ్ ఉండకూడదు: అధికారుల లాగిన్ లోకి వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, 'ఎట్ టూ వ్యూ' విభాగంలో ఒక్క అర్జీ కూడా ఉండకూడదని స్పష్టం చేశారు. నాణ్యమైన పరిష్కారం: ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, నాణ్యమైన పరిష్కారం చూపాలని సూచించారు. అర్జీదారులకు ఇచ్చే ఎండార్స్‌మెంట్లు (లిఖితపూర్వక సమాధానాలు) అత్యంత స్పష్టంగా ఉండాలని ఆదేశించారు. రీ-ఓపెన్ అర్జీలపై నిఘా: ఒకసారి పరిష్కారం చూపిన తర్వాత మళ్ళీ రీ-ఓపెన్ అయ్యే అర్జీలపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని, అవి మళ్లీ పెండింగ్‌లో పడకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు తెలిపారు. ప్రజల సంతృప్తి ముఖ్యం: 1100 కాల్ సెంటర్ ద్వారా ప్రభుత్వం నేరుగా సిటిజన్ ఫీడ్ బ్యాక్ తీసుకుంటుందని, అధికారులు అందించే పరిష్కారం పట్ల ప్రజలు పూర్తి సంతృప్తి వ్యక్తం చేసేలా పని తీరు ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ఇంచార్జి డి.ఆర్.ఓ చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అనురాధ, కొండయ్య, సునీతతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నంద్యాలలో ఇంధన కొరత లేదు









**పానిక్ బాయింగ్ వద్దు.. అవసరానికి మాత్రమే ఇంధనం వినియోగించాలి: జిల్లా యంత్రాంగం సూచనలు.**

**పెట్రోల్ బంకులపై ఆకస్మిక తనిఖీలు - బ్లాక్ మార్కెటింగ్‌పై కఠిన చర్యలు. కూపన్ తప్పనిసరి. క్యాన్లలో ఇంధన సరఫరాపై కఠిన నిబంధనలు అమలు.**

**జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ.**

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.

నంద్యాల జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరా పరిస్థితులు పూర్తిగా నియంత్రణలో ఉన్నాయని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి స్పష్టం చేశారు. సోమవారం నంద్యాల పట్టణంలోని ఐఓసిఎల్ , బిపిసిఎల్ , హెచ్‌పిసిఎల్, వంటి పలు పెట్రోల్ బంకులను జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పెట్రోల్ మరియు డీజిల్ సరఫరా పరిస్థితులు పూర్తిగా నియంత్రణలో ఉన్నాయని స్పష్టంచేశారు. ప్రస్తుతం ఎక్కడా ఇంధన కొరత లేదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరానికి అనుగుణంగా అన్ని పెట్రోల్ బంకులకు సరిపడా ఇంధనం అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో సరఫరా సజావుగా కొనసాగుతున్నందున, వాహనదారులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోరని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం 223 పెట్రోల్ బంకులు పనిచేస్తుండగా, వాటిలో 33 రిలయన్స్, 2 జియో బంకులు ఉండగా, మిగిలినవి ఐఓసిఎల్ , బిపిసిఎల్ , హెచ్‌పిసిఎల్ వంటి ప్రభుత్వ రంగ సంస్థల ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయన్నారు. అన్ని బంకుల్లో సరిపడా పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నాయని కలెక్టర్ ధృవీకరించారు. కొన్ని ప్రాంతాల్లో ఉదయం సమయంలో తాత్కాలికంగా డీజిల్ నిల్వలు తగ్గిన విషయం తమ దృష్టికి వచ్చిన వెంటనే ఆయిల్ కంపెనీల సేల్స్ అధికారులతో సమన్వయం చేసి, సాయంత్రం 5 గంటల కల్లా అన్ని బంకుల్లో సరఫరా సాధారణ స్థితికి తీసుకువస్తామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ప్రజలు అనవసరంగా ఆందోళనకు గురికాకుండా, సాధారణ అవసరాలకు సరిపడా మాత్రమే ఇంధనం వినియోగించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. కాన్లలో లేదా డ్రమ్‌లలో అధిక మొత్తంలో ఇంధనాన్ని నిల్వ చేయవద్దని సూచించారు. ఇంధనాన్ని కాన్లలో సరఫరా చేయడంపై కఠిన నిబంధనలు అమలులో ఉన్నాయని తెలిపారు. వ్యవసాయ అవసరాల కోసం హార్వెస్టర్లు, ట్రాక్టర్లకు డీజిల్ కావాలంటే సంబంధిత వ్యవసాయ అధికారి మరియు తహసీల్దార్ ధృవీకరించిన కూపన్ తప్పనిసరి అని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రధాన ఆయిల్ కంపెనీల పెట్రోల్ బంకులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి బంక్ వద్ద పోలీస్, రెవెన్యూ అధికారులను పర్యవేక్షణ కోసం నియమించామన్నారు. పెట్రోల్, డీజిల్‌ను లూజ్‌గా (క్యాన్లు, బాటిళ్లలో) విక్రయించడం పూర్తిగా నిషేధించామని, కేవలం అధికారుల ధృవీకరణ ఉన్న కూపన్‌తోనే రైతులకు సరఫరా చేస్తామని పేర్కొన్నారు. జిల్లాలో తగినంత ఇంధన నిల్వలు ఉన్నందున ప్రజలు ఎవరూ భయాందోళనలకు గురికావద్దని, అవసరానికి మించి కొనుగోలు చేసి నిల్వ చేయకుండా సహకరించాలని ఎస్పీ సూచించారు. బ్లాక్ మార్కెటింగ్ లేదా అక్రమ నిల్వలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ప్రజలు సహకరించి పరిస్థితిని సాధారణంగా కొనసాగించేందుకు సహాయం చేయాలని అధికారులు కోరారు.

## పిల్లలకు ఎం.ఆర్ వ్యాక్సిన్ తప్పనిసరి సంపూర్ణ ఆరోగ్యానికి కీలకం: వైద్యాధికారి సౌమ్య



బద్వేల్, ఏప్రిల్ 27 ( పల్లె వెలుగు)

పట్టణంలోని కోట వీధి యూపిహెచ్సి పరిధిలో ఎం.ఆర్ (మీజిల్స్-రుబెల్లా) వ్యాక్సిన్ కార్యక్రమం సోమవారం ప్రత్యేక క్యాంపుగా నిర్వహించారు. అభరావతి వీధిలోని అంగన్వాడి కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సౌమ్య పాల్గొని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మీజిల్స్ మరియు రుబెల్లా వంటి ప్రమాదకర వ్యాధుల నుండి పిల్లలను రక్షించడానికి ఎం.ఆర్ వ్యాక్సిన్ ఎంతో అవసరమన్నారు. 10 నుంచి 12 నెలల లోపు పిల్లలకు మొదటి డోస్, 16 నుంచి 24 నెలల మధ్య రెండవ డోస్ తప్పనిసరిగా వేయించాలన్నారు. ఈ వ్యాక్సిన్ వల్ల అతిసారం, నిమోనియా వంటి వ్యాధులు రాకుండా ఉండడమే కాకుండా రోగనిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు. ఈ నెల నుండి అక్టోబర్ వరకు మూడు విడతలుగా వ్యాక్సిన్ కార్యక్రమం కొనసాగుతుందని, ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించాలని కోరారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని ప్రజలు ఉదయం 10 గంటల లోపు పనులు పూర్తి చేసుకుని ఇంటికే పరిమితమవ్వాలని, సాయంత్రం 5 గంటల తర్వాతే బయటకు రావాలని సూచించారు. వైద్య సిబ్బంది ద్వారా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచామని, అవసరమైతే ఏఎన్ఎంలు, ఆశా వర్కర్ల వద్ద నుండి పొందవచ్చన్నారు. హెల్త్ అసిస్టెంట్ శ్రీరామయ్య మాట్లాడుతూ, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమల పెరుగుదలను నివారించవచ్చని తెలిపారు. ఇంటింటికి వెళ్లి లార్వా సర్వే, ఫీవర్ సర్వే నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల చికిత్సలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో అధిక ఖర్చు చేయకుండా ప్రభుత్వ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శ్రీదేవి, ఆశా వర్కర్ జయలక్ష్మి మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## టిడిపి నాయకుని సారథ్యంలో షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు

దొర్నిపాడు ఏప్రిల్ 27 పల్లె వెలుగు న్యూస్




దొర్నిపాడుగ్రామంలో మే 5, 6, 7 తేదీలలో ఘనంగా నిర్వహించే గణాలు చౌడేశ్వరి దేవి, అంకాలమ్మ, గంగాభవాని దేవిల తిరుణాలసందర్భంగా మండల సీనియర్ టిడిపి నాయకుడు న్యాయవాది కాకర్ల రమేష్ చౌదరి సారథ్యంలో మండల స్థాయి సెటిల్ బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహిస్తున్నట్లుకమిటీ సభ్యులు కాకర్ల శ్రీనివాసులు తెలిపారు, మే నెల రెండు మూడు తేదీలలో సాయంత్రం ఐదు గంటల నుండి రాత్రి 11 గంటల వరకు దొర్నిపాడు జడ్పీ పాఠశాల మైదానంలో నిర్వహిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు, ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా గ్రామాల్లో జరిగే ప్రతి పోటీ కార్యక్రమాలకు రమేష్ చౌదరి తనవంతు సహాయ సహకారాలు అందించి పోటీలను నిర్వహించేవాడు అందులో భాగంగా తిరుణాల సందర్భంగా పోటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు, టిడిపి నాయకుడు కాకర్ల రమేష్ చౌదరి మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులలో ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని పెంపొందించేందుకు ఈ విధమైన పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు మొదటి బహుమతి 10,000 రెండో బహుమతి 5000 మూడో బహుమతి మూడు వేల రూపాయలను అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు పోటీల నిర్వహణకమిటీ వారి నిర్ణయం అన్నారు, ఏప్రిల్ 30 తేదీలోగ 200 ప్రవేశరుసుచెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 7842402006, 9703835966 నంబర్లను సంప్రదించవలెను.

# పెట్రోల్ బంకుల తనిఖీలు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 27:**

బండి ఆత్మకూరులో సోమవారం తాసిల్దార్ పద్మావతమ్మ పెట్రోల్ బంకులను తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ టీం సభ్యులు పద్మావతమ్మ వ్యవసాయ అధికారి పవన్ కుమార్ పోలీస్ శాఖ సంయుక్తంగా పెట్రోల్ బంకులను తనిఖీ చేశారు. బండి ఆత్మకూరు లోని పెట్రోల్ బంకులతోపాటు సంత జూటూరు గ్రామంలోని పెట్రోల్ బంకులను కూడా తనిఖీ చేశారు. ప్రస్తుతం రైతులు వరి కోత లను నిర్వహించుకుంటున్న సమయంలో రైతులు ఇబ్బంది పడకుండా డీజిల్ కోసం టోకెన్ సిస్టంలో ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు. రైతులకు మండల వ్యవసాయ అధికారి టోకెన్లను జారీ చేస్తారని, వాటిని నిర్ధారించి తహసిల్దార్ టో కనలను రైతులకు అందజేయటం జరుగుతుందని తాసిల్దార్ పేర్కొన్నారు. వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా పెట్రోల్ డీజిల్ లను సరఫరా చేయాలని బంకు యజమానులకు సూచించారు. పెట్రోల్ను బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాలలోని బ్లాక్ పాయింట్లలో పెట్రోలు ఎక్కువ ధరకు అమ్మినట్లయితే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం పెట్రోల్ బంక్ లోని ఇంధన నిలవాలపై టాస్క్ ఫోర్సు తనిఖీలను నిర్వహించింది. ఈ తనిఖీలలో ఏ ఎస్ ఐ అక్బర్, గ్రామ రెవెన్యూ అధికారులు నాగేశ్వరరావు నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో వైద్యం అందించి పశువుల ప్రాణాలను కాపాడిన పశు వైద్యులు





**పల్లె వెలుగు బేతంచెర్ల ప్రతినిధి (ఏప్రిల్ 27):--**

బేతంచెర్ల మండలంలోని గోరుమానకొండ గ్రామం నందు పశు వులు జొన్న నాము కర్రలు తినడం వలన విసతుల్యమై సుమారు 40 పశు వులు అస్వస్థతకు గురి అయినయి .సమాచారం అందిన వెంటనే పశువైద్య పరిధిలోని పశు వైద్యులు పశువైద్య సహాయకులు గోపాల మిత్రులు అటెండర్లు అందరూ వెళ్లి సకాలంలో కాలంలో వైద్యం చేయడం వలన ప్రాణాపాయం తప్పినది. ఒక్క పశువు మాత్రమే చనిపోవడం జరిగింది. గ్రామస్తులు వైద్య బృందానికి ధన్యవాదాలు తెలిపారు. పశు సంచాలకులు డాక్టర్ రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ రైతు సోదరులకు అందరికీ తెలియజేసే విషయం ఏమనగా జొన్నలు కోసిన తర్వాత చిన్న కర్రలు ఉన్నటువంటి పొలంలో పాడి పశువు లు,గొర్రెలు ,మేకలను మేతను మేపకూడదని రైతులకు తెలిపారు.

# డీజిల్,పెట్రోల్ కోసం ప్రజలు ఆందోళన చెందవద్దు

**బేతంచెర్ల తహసీల్దార్,**

**పల్లె వెలుగు బేతంచెర్ల (ఏప్రిల్ 27):--**

బేతంచెర్లమండలంలోని అన్ని పెట్రోల్ బంకులకు సోమవారం సాయంత్రానికి పెట్రోల్ మరియు డీజిల్ సరఫరా అవుతుందన్నారు.కాబట్టి ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురి కాకుండా, ఈ ఒక్కరోజు అవసరానికి మాత్రమే ఇంధనం తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. భద్రతా కారణాల దృష్ట్యా బాటిళ్లు మరియు కాన్‌లలో పెట్రోల్/డీజిల్ ఇవ్వడం పూర్తిగా నిషేధించబడిందన్నారు ఎవరైనా దీనిని ఉల్లంఘించిన పక్షంలో సంబంధిత పెట్రోల్ బంక్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోబడుననితెలియజేసారు. అలాగే, స్టాక్ ఉన్నప్పటికీ "చీశీ కొశీష్ని" అని బోర్డు ప్రదర్శించిన పెట్రోల్ బంక్‌లపై కఠిన చర్యలు తీసుకుని, అవసరమైతే ఆ బంక్‌లను సీజ్ చేయబడుతుంద్దన్నారు. రేపటి నుండి ఇంధన సరఫరా సేవలు యథావిధిగా కొనసాగేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపట్టిందని కాబట్టి ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని ప్రజలందరూ సహకరించి శాంతి భద్రతలను కాపాడాలన్నారు.

# రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు సేవలు చిరస్మరణీయం: కలెక్టర్ రాజకుమారి

**ప్రజా సంక్షేమానికి అంకిత భావంతో నిలిచిన మహారాజుకు ఘన నివాళి.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించడంలో విశేష కృషి చేసి "ప్రజల రాజు"గా పేరు పొందిన రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో ఆయన జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాము నాయక్, సెట్కూరు సీఈఓ వేణుగోపాల్, జిల్లా పర్యాటక శాఖ అధికారి విజయలక్ష్మి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గుణ భూషణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ప్రముఖ జమీందారులలో ఒకరని తెలిపారు. గుంటూరు జిల్లాలోని అమరావతి ప్రాంతాన్ని కేంద్రంగా చేసుకుని ఆయన పరిపాలన సాగించారని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం, ధార్మిక సేవలు, వ్యవసాయ అభివృద్ధి, పట్టణ నిర్మాణం వంటి అనేక రంగాల్లో ఆయన చేసిన సేవలు అపారమని కొనియాడారు. 1761 ఏప్రిల్ 27న జగ్గన్న, అచ్చమ్మ దంపతులకు జన్మించిన వెంకటాద్రి నాయుడు, కృష్ణా జిల్లాలోని చింతపల్లి సంస్థానానికి చెందినవారని, 1783లో పట్టాభిషేకం పొందారని తెలిపారు. ప్రజలపై అధిక పన్నుల భారం మోపడానికి ఆయన వ్యతిరేకంగా నిలిచారని చెప్పారు. ప్రజల అవసరాలను ముందుగానే గుర్తించి సమర్థవంతమైన పాలన అందించారని వివరించారు. కరువు సమయంలో ప్రజలను ఆదుకునేందుకు ధనాగారాన్ని సిద్ధం చేసి సహాయం చేయడంతో ప్రజలు ఆయనను "ప్రజల రాజు"గా గౌరవించారని పేర్కొన్నారు. బ్రిటిష్ పాలనలో సైన్యం తగ్గించబడిన అనంతరం రాజధానిని అమరావతి (ధరణికోట)కు మార్చి అద్భుత కట్టడాలను నిర్మించారని తెలిపారు. గుంటూరు జిల్లాలోని పొన్నూరులో అమరేశ్వరాలయాన్ని పునర్నిర్మించిన ఘనత కూడా ఆయనదేనని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లోని పంచారామ క్షేత్రాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. దైవభక్తితో అనేక ఆలయాలను నిర్మించి ధార్మిక సేవలకు విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ఒకేచోట ప్రతిష్ఠించబడిన అరుదైన ఆలయాన్ని నిర్మించారని, ఆ ఆలయంలో శివుడికి చేసే అభిషేక జలం మరియు విష్ణువుకు సమర్పించే పుష్పాలు కిందనున్న బ్రహ్మదేవుని పాదాల వద్దకు చేరేలా ప్రత్యేక నిర్మాణం ఉందని వివరించారు. పొన్నూరులో నిర్మించిన ఆలయాలు, గోపురాలు, తొమ్మిది ఆలయాల సముదాయం ఆయన వైభవాన్ని ప్రతిబింబిస్తాయని తెలిపారు. ధర్మం, న్యాయం, అభివృద్ధి కోసం కృషి చేసిన మహారాజుగా గుంటూరు, కృష్ణా జిల్లాల ప్రజల హృదయాల్లో ఆయన చిరస్థాయిగా నిలిచారని కలెక్టర్ కొనియాడారు. ఇటీవల ఆజాదీ కా అమృత్ మహోత్సవం సందర్భంగా ఈ చారిత్రక ప్రదేశాలను సందర్శించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం గర్వకారణమని కలెక్టర్ పేర్కొన్నారు.

# ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలి







**రీ-ఓపెన్ అర్జీలపై ప్రత్యేక దృష్టి అవసరం.**

**పీజీఆర్ఎస్‌లో 258 దరఖాస్తులు స్వీకరణ.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

జిల్లాలో ప్రజా సమస్యలను నిర్దేశిత గడువు (ఎస్ ఎల్ ఏ) దాటకుండా వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆమె ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చిన అర్జీలను ఆలస్యం చేయకుండా, సమయపాలనతో పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా రీ–ఓపెన్ అయిన కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, అర్జీదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా అధికారుల లాగిన్‌లలో నమోదైన 153 అర్జీలు ఇంకా ఓపెన్ చేయబడలేదని గుర్తించిన కలెక్టర్, వెంటనే వాటిని పరిశీలించి చర్యలు ప్రారంభించాలని ఆదేశించారు. అలాగే ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కార్యాలయాల పరిధిలో రీ–ఓపెన్ అయిన అర్జీలను ప్రాధాన్యతతో తీసుకుని త్వరితగతిన పరిష్కరించాలన్నారు. రెవెన్యూ, సర్వే, పంచాయతీరాజ్, పోలీస్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, దేవాదాయ, హౌసింగ్ తదితర శాఖలకు సంబంధించిన కేసులు అధికంగా రీ–ఓపెన్ అవుతున్న నేపథ్యంలో, ఆయా సమగ్ర పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 159 అర్జీల స్వీకరణ భూ సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయని కలెక్టర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి వేగంగా పరిష్కరించే అవకాశం ఈ క్లినిక్స్ ద్వారా లభిస్తోందన్నారు. ఈ క్లినిక్స్ ద్వారా మొత్తం 159 దరఖాస్తులు స్వీకరించగా, వాటిలో గ్రామ/వార్డు సచివాలయ సేవలకు సంబంధించినవి – 4, అడంగల్ సవరణలు – 28, చుక్కల భూములు, 22–ఎ భూముల సమస్యలు – 25, అసైన్డ్ భూములు, ఆక్రమణలు – 33, రెవెన్యూ కోర్టు, ఆర్ఓఆర్ సంబంధితవి 35, సర్వే, రీ–సర్వే అంశాలు – 24, దేవాదాయ, వక్ఫ్ భూములు – 10 ఉన్నట్లు వివరించారు. పీజీఆర్ఎస్‌లో స్వీకరించిన ముఖ్య అర్జీలు బనగానపల్లె మండలం బీసీ కాలనీకి చెందిన తాజున్ అనే మహిళ, తనకు ఒంటరి మహిళ పెన్షన్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పాములపాడు మండలం లింగాల గ్రామానికి చెందిన పూజల నాగేశ్వర్ రెడ్డి, తన భూమి (సర్వే నెం.148లో 3.8 ఎకరాలు) ఆన్‌లైన్ నమోదు చేసి పాస్‌బుక్ మంజూరు చేయాలని కోరారు. నంద్యాల పట్టణం రైతునగర్‌కు చెందిన పిక్కిలి జయమ్మ, ప్రాంతంలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మౌలిక వసతులు కల్పించాలని కోరారు. గోస్పాడు మండలం గోస్పాడు గ్రామానికి చెందిన ఎం. చంద్రశేఖర్, గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని అర్జీ సమర్పించారు. ఇంకా పలు సమస్యలపై ప్రజలు అర్జీలు సమర్పించగా, వాటన్నింటినీ సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ వెంటనే పరిష్కరించేందుకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి ఉమామహేశ్వరి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 80 ఫిర్యాదులు


**విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిధిలో న్యాయం చేస్తాం.**

**ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ.**

**జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా క్రైమ్.**





నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ( 27-04-2026) నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఫిర్యాదిదారుల నుంచి 80 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ స్వయంగా మాట్లాడి ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని,ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# 56 మంది రైతులకు డీ-నోటిఫై క్లియరెన్స్ పత్రాల పంపిణీ





**దీర్ఘకాలిక భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా కీలక అడుగు.**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

జిల్లాలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు పరిష్కారం చూపుతూ, నిషేధిత జాబితాలో ఉన్న చుక్కల భూములు మరియు 22-ఎ(1) భూములకు సంబంధించిన 56 మంది రైతులకు డీ-నోటిఫై క్లియరెన్స్ పత్రాలను అందజేసినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఈ పత్రాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ సమస్యలపై ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను సమగ్రంగా పరిశీలించి, నిషేధిత జాబితాలో ఉన్న భూములకు సంబంధించి అర్హులైన రైతులకు డీ-నోటిఫికేషన్ మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. చుక్కల భూముల సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం 2017లో ప్రత్యేక చట్టం తీసుకువచ్చిందని, ఆ చట్టం ప్రకారం గత 12 ఏళ్లుగా నిరంతరాయంగా భూమిని అనుభవిస్తున్న వారికి క్రమబద్ధీకరణ చేసే అవకాశం కల్పించినట్లు వివరించారు. ఇంకా కొన్ని ప్రాంతాల్లో ఉన్న చిన్నచిన్న సమస్యలను కూడా తుది దశలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ భూములు, నీటి వనరులు (కుంటలు, వాగులు, వంకలు, చెరువులు) మరియు పోరంబోకు భూములను సంరక్షించడం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యత అని స్పష్టం చేశారు. రెవెన్యూ, వాటర్ రిసోర్సెస్, ఆర్ & బి, పంచాయతీరాజ్ శాఖల అధికారులు సమన్వయంతో ప్రభుత్వ భూముల పరిరక్షణలో చురుకుగా వ్యవహరించాలని సూచించారు. గత ఐదారు సంవత్సరాలుగా వివిధ కారణాలతో పెండింగ్‌లో ఉన్న చుక్కల భూములు మరియు 22-ఎ(1) భూముల సమస్యలను సంబంధిత రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించామని తెలిపారు. ఈ ప్రక్రియలో తహశీల్దార్లు, ఆర్డీఓలు మరియు సంబంధిత సిబ్బంది కీలక పాత్ర పోషించారని అభినందించారు. సంబంధిత సర్వే నంబర్ల భూములను ఐజీఆర్ఎస్ నిషేధిత జాబితా నుంచి డీ-నోటిఫై చేయాలని రిజిస్ట్రార్‌లకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొత్తం 56 మంది రైతులకు డీ-నోటిఫై పత్రాలను అందజేశారు. అందులో ఆత్మకూరు మండలానికి చెందిన రైతులకు 63.69 ఎకరాలు, నంద్యాల, డోన్, బనగానపల్లె మండలాలకు చెందిన రైతులకు 85.51 ఎకరాల విస్తీర్ణంలో భూములకు సంబంధించిన క్లియరెన్స్ పత్రాలు పంపిణీ చేశారు.

# స్వీయ గణన పూర్తి చేయాలి



**ఇంధన నిల్వలపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ.**

**నో స్టాక్ బోర్డులు పెట్టినట్లయితే కఠిన చర్యలు తప్పవు.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జనగణన కార్యక్రమంలో భాగంగా జిల్లా అధికారులు తమ వ్యక్తిగత వివరాలతో పాటు కార్యాలయ సిబ్బంది వివరాలను తప్పనిసరిగా తక్షణమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్లో జనగణన, పెట్రోల్/డీజిల్ నిల్వలు తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మరియు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జనగణన ద్వారా ప్రభుత్వ పథకాల రూపకల్పన, సంక్షేమ కార్యక్రమాల అమలు, నియోజకవర్గాల పునర్విభజన, అభివృద్ధి అంచనాలు వంటి కీలక అంశాలు నిర్ణయించబడతాయని తెలిపారు. జిల్లాలో సుమారు 20 వేల ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారని, అందరూ తమ వివరాలను సమయానికి నమోదు చేయాలని సూచించారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలకు జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని స్పష్టం చేశారు. ఇంధన నిల్వలు సాధారణ స్థితికి జిల్లాలో పెట్రోల్, డీజిల్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, ప్రజలు వదంతులను నమ్మకుండా సాధారణ వినియోగాన్ని కొనసాగించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అధికంగా నిల్వ చేసుకునే ఉద్దేశంతో పెద్ద క్యాన్లతో రావడం వల్లే తాత్కాలిక సమస్యలు ఏర్పడుతున్నాయని తెలిపారు. సాధారణంగా ప్రతి రెండు రోజులకు ఒకసారి ఇంధన సరఫరా జరుగుతుందని వివరించారు. జిల్లాలో రోజువారీగా పెట్రోల్ వినియోగం సుమారు 2.58 లక్షల లీటర్లు, డీజిల్ వినియోగం 5.29 లక్షల లీటర్ల వరకు ఉంటుందని తెలిపారు. జిల్లాలో మొత్తం 203 పెట్రోల్ బంకులు ఉండగా, ఐఓసిఎల్, బిపిసిఎల్, హెచ్‌పిసిఎల్ ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు నయారా, రిలయన్స్ వంటి ప్రైవేట్ బంకులు కూడా పనిచేస్తున్నాయని చెప్పారు. ఇంధన సరఫరా అనంతపురం, కడప మరియు కాకినాడ ప్రాంతాల నుంచి జరుగుతోందని వివరించారు. కట్టుదిట్టమైన తనిఖీలు నిబంధనలు తప్పనిసరి ఆర్డీఓలు, తహసీల్దార్లు పెట్రోల్ బంకులను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడైనా 'నో స్టాక్' బోర్డులు కనిపిస్తే, వెంటనే 'డిప్' పద్ధతి ద్వారా ట్యాంకుల్లోని నిల్వలను పరిశీలించాలని సూచించారు. స్టాక్ ఉండి కూడా కావాలనే బోర్డులు పెడితే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే బంకులను సీజ్ చేయాలని హెచ్చరించారు. ప్రతి పెట్రోల్ బంకు వద్ద రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖలతో కూడిన మూడు సభ్యుల బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వ్యవసాయ అవసరాల దృష్ట్యా హార్వెస్టర్లు, ట్రాక్టర్లకు 50 లీటర్లు, కార్లకు 15 లీటర్లు, బైక్‌లకు 3 నుండి 5 లీటర్ల వరకు మాత్రమే ఇంధనం ఇవ్వాలని సూచించారు. పరిశ్రమలకు చెందిన వాహనాలు క్యూ లైన్‌లోకి రానీయవద్దని ఆదేశించారు. అత్యవసర అవసరాల కోసం అంబులెన్సులు, పోలీస్ వాహనాలకు 1,500 నుంచి 2,500 లీటర్ల వరకు 'డెడ్ స్టోరేజ్' నిల్వ ఉంచుతున్నట్లు తెలిపారు. జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో తాత్కాలికంగా స్టాక్ సమస్యలు ఉన్నప్పటికీ, మరికొన్ని ప్రాంతాల్లో పరిస్థితి సాధారణంగా ఉందని, సాయంత్రం నాటికి అన్ని ప్రాంతాల్లో ఇంధన సరఫరా పూర్తిగా సాధారణ స్థితికి వస్తుందని కలెక్టర్ వెల్లడించారు.

# అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలకు పరిష్కారం

**కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

**'ప్రజా ఫిర్యాదుల' స్వీకరణకు 13 అర్జీలు**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**



మీ కోసం – ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలకు అధికారులు పరిష్కార మార్గం చూపాలని కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని కర్నూలు నగరపాలక సమావేశ భవనంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ కాలనీలకు సంబంధించి 13 అర్జీలు రాగ, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. వచ్చిన విన్నపాల్లో కొన్ని.. 1. వివియన్ ఫంక్షన్ హాల్ పరిసర కాలనీల్లో వీధి దీపాలు వెలగడం లేదని, మరమ్మత్తులు చేపట్టాలని యు.నాగన్న అర్జీ సమర్పించారు. 2. అపూర్వ గార్డెన్స్ వద్ద ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలను తొలగించాలని స్థానికులు భాస్కర్, జయరాం, రమేష్ రెడ్డి, తదితరులు విన్నవించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, కార్యదర్శి నాగరాజు, ఆర్వో స్వర్ణలత, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, తదితరులు పాల్గొన్నారు.

# ఆదోని జిల్లా సమస్యను గాలికి వదిలిన అధికార పార్టీ నాయకులు

**పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడుకున్న పాలక ప్రతిపక్షా నాయకులు.**



**ఆదోని (పల్లె వెలుగు):**

ఆదోని జిల్లా సాధన జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష 163వ రోజు దీక్షలో రామాంజనేయులు, వై యాంకోబా, అనువాల పాండురంగ, రామకృష్ణ, బసాపురం మల్లయ్య కూర్చోవడం జరిగింది, దీక్షను ఉద్దేశించి జేఏసీ నాయకులు దాసరి గోవిందురాజులు, సుజ్ఞానమ్మ, మాట్లాడుతు ఆదోని కూటమి ఎమ్మెల్యే పార్థసారధి, 4మండలలు మరియు జిల్లా గురించి మీరు అసెంబ్లీలో మాట్లాడి నందుకు ఆదోని జిల్లా సాధన జేఏసీ మరియు ఆదోని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నాం. కానీ మీరు ఉన్న ఆదోని ఇలకాలో ఆదోని జిల్లా కోరుతూ 163రోజులుగా రిలే నిరాహార దీక్షలు జరుగుతున్నాయి కదా ఇంతవరకు మీరు కూడా ఖచ్చితమైన హామీ ఇప్పించలేదని ఆదోని జిల్లా సాధన జేఏసీ మరియు ఆదోని ప్రజలు అసంతృప్తితో ఉన్నాం అయ్యా ఎమ్మెల్యే పార్థసారథి మీరు అనుకుంటే హామీ ఇప్పించడం పెద్ద పనికాదు అని మేము అనుకుంటున్నాం ఎందుకంటే కేంద్ర కమిటీలో మీరు భాగస్వాములుగా ఉన్నారు ప్రధానమంత్రి నీ ఒప్పించి ఆదోని జిల్లా సాధిస్తారని మరియు సాధించాలని ఆదోని ప్రజలు మరియు జేఏసీ నాయకులు ఎదురుచూస్తున్నాం ఎందుకు ఎదురు చూస్తున్నాం అంటే గత 70 ఏళ్లుగా ఆదోని అభివృద్ధి చెందకుండా అక్కడే ఉండిపోయింది దాన్ని గమనించి ఆదోని ప్రజలు కొత్త నాయకుడు వస్తే ఆదోని అభివృద్ధి చెంది మా బాధలు కష్టాలు తీరుతాయని నమ్మి 27 రోజుల్లో మిమ్మల్ని ఎమ్మెల్యేగా ఆదోని ప్రజలు గెలిపించుకున్నాం కాబట్టి, ఆదోని జిల్లా చేస్తామని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నుండి మరియు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నుండి మీడియా ముఖంగా ఖచ్చితమైన హామీ.. ఇప్పించి ఆదోని ప్రజలు రుణం తీర్చుకుంటారని ఆశిస్తున్నాం, ఈ కార్యక్రమంలో ఆదోని జిల్లా సాధన జేఏసీ నాయకులు పగడాల కోదండ, వైపి నాగరాజు, బండారి హనుమంతు, గుమ్మల బాలస్వామి, మాదాసు జగన్, దాసరి నరేష్, బిఎస్పీ రామలింగయ్య, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఏబీఎన్ రాధాకృష్ణపై చర్యలు తీసుకోవాలని వైసీపీ డిమాండ్: నంద్యాల ఎస్పీకి వినతిపత్రం అందజేత







**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

ఏబీఎన్ ఆంధ్రజ్యోతి అధినేత వేమూరి రాధాకృష్ణ (ఆర్ కె) 'వీకెండ్ కామెంట్' కార్యక్రమంలో చేసిన అనుచిత వ్యాఖ్యలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలను, వైసీపీ కార్యకర్తలను కించపరిచేలా మాట్లాడిన ఆయనపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎమ్మెల్యే లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి , కాటసాని రామిరెడ్డి , శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి , మాజీ ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి , నంద్యాల నియోజకవర్గ పరిశీలకుడు సూర్యనారాయణ రెడ్డి , శ్రీశైలం నియోజకవర్గ పరిశీలకుడు పిపి మధుసూదన్ రెడ్డి , వైఎస్ఆర్సిపి నేతలు జిల్లా ఎస్పీని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వైసీపీ నేతలు మీడియాతో మాట్లాడుతూ...ఈ నెల 4వ తేదీన ప్రసారమైన 'వీకెండ్ కామెంట్ బై ఆర్కే' ప్రోగ్రామ్‌లో మహిళలను ఉద్దేశించి అత్యంత హేయమైన వ్యాఖ్యలు చేశారని వైసీపీ నేతలు మండిపడ్డారు. ఈ వ్యాఖ్యలపై ఇప్పటికే ఈ నెల 9వ తేదీన నంద్యాల రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా, ఇంతవరకు ఎలాంటి కేసు నమోదు చేయకపోవడంపై నేతలు అసహనం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ.. "జగన్ మోహన్ రెడ్డి చెబితే సొంత భార్యలను కూడా చెల్లెళ్లుగా భావిస్తారంటూ ఆర్కే చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయి. ఇలాంటి వికృత ఆలోచనలు రాధాకృష్ణ వంశంలోనే ఉండి ఉండవచ్చు" అంటూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. "జర్నలిజం ముసుగులో నీచమైన రాజకీయాలు చేస్తూ, మహిళా లోకాన్ని అవమానిస్తున్న రాధాకృష్ణపై కేసు నమోదు చేయాలని, కూటమి ప్రభుత్వం అధికారంలో ఉందనే గర్వంతో ఇలాంటి డైవర్షన్ పాలిటిక్స్ చేయడం మానుకోవాలని వైసీపీ నేతలు హెచ్చరించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని, వైసీపీ శ్రేణులను లక్ష్యంగా చేసుకుని వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్న ఏబీఎన్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని వారు స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ సాయినాథరెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం సెక్రటరీ శశికళ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నిసా, వైసిపి నంద్యాల జిల్లా కమిటీ సభ్యులు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర,డబుల్ ఇంజన్ ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే ఇంధన సంక్షోభం సిపిఐ






**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

జిల్లా అధికారులు డీజిల్ పెట్రోల్ కొరత లేదని తెలియజేస్తున్న కృతిమ కొరత సృష్టిస్తూ ప్రజలను ఇబ్బందులు పెడుతున్న పెట్రోల్ బంకుల యజమానులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని సిపిఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కానీ, నంద్యాల జిల్లాలో కానీ గత 5 రోజులుగా పెట్రోల్, డీజిల్ సరైన సమయంలో దొరకపోవడం వల్ల తీవ్రమైన సంక్షోభంగా మారిందనీ వాహనదారులు గంటల తరబడి పెట్రోల్ బంకుల వద్ద క్యూలైన్లలో నిలబడి అవస్థలు పడుతున్నారనీ, వెంటనే ఈ ఇంధన కొరత సమస్య పరిష్కారానికి డబుల్ ఇంజన్ సర్కార్ కృషి చేయకపోతే ప్రజాగ్రహం తప్పదని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్ సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పట్టణంలోని పెట్రోల్ డీజిల్ బంక్ యజమానులు కృత్రిమ కొరత సృష్టించి ప్రజలను ఇబ్బందులకు గురి చేసేదాన్ని నిరసిస్తూ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో నంద్యాల సంజీవ్ నగర్ గేటు సమీపంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం ఎదుట నిరసన తెలియజేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్, అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న పాల్గొన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం "డబుల్ ఇంజన్" పేరుతో పరిపాలన గొప్పగా చెబుతుంటే, నేలమీద ప్రజలు ఇంధనం కోసం క్యూల్లో నిలబడాల్సిన దుస్థితి ఏర్పడటం వారి వైఫల్యాన్ని బహిర్గతం చేస్తోందనీ గతంలో నోట్ల రద్దు సమయంలో కూడా ప్రజలు ఇలాగే క్యూ నిలబడి ఇబ్బందులకు గురై మరి మరణించిన సందర్భాలు కూడా ఉన్నాయని , ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలఇంధన అవసరాలను తీర్చేందుకు పెట్రో బంకుల వద్ద క్యూలు నిలబడి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని రాష్ట్ర జిల్లా రెవెన్యూ, సివిల్ సప్లయిస్, పోలీస్, విజిలెన్స్ శాఖలు చిత్తశుద్ధితో సమన్వయంతో పనిచేయాలన్నారు. నంద్యాల పట్టణం లో తక్షణమే పెట్రోల్, డీజిల్ సరఫరాను పునరుద్ధరించి, అవసరమైనంత నిల్వలు కల్పించాలనీ, కృత్రిమ కొరతలకు కారణమైన అధికారులపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలనీ బ్లాక్ మార్కెటింగ్, అధిక ధరలపై వెంటనే ప్రత్యేక దాడులు నిర్వహించాలనీ, ఈ ఇంధన కొరతను పూర్తిగా నివారించకపోతే, సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో పెట్రోల్ బంకుల వద్ద ఆందోళనలు చేపట్టి, కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను నిరసిస్తూ పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని పై నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు హుస్సేన్ భాష, దానం, నాగార్జున, సాల మద్దిలేటి, మద్దయ్య , ఖలీల్, నబిసా, మున్నా, రంగయ్య, దస్తగిరి, రమణ, పెద్ద రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నల్లమల ఘాట్లో రోడ్డు ప్రమాదం -9 మందికి గాయాలు







**మహానంది, పల్లె వెలుగు**

నంద్యాల- గిద్దలూరు రహదారి నల్లమల ఘాట్ రోడ్ లో బొలెరో వాహనం బోల్తా పడి 9 మందికి తీవ్ర గాయాలయ్యాయి. సోమవారం మహానంది ఎస్ఐఎన్ రామ్మోహన్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. మహానంది మండలం గాజులపల్లె గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన వ్యవసాయ మహిళ కూలీలు బొలెరో వాహనంలో మార్కాపురం జిల్లా గిద్దలూరు ప్రాంతంలోని పొలాల్లోపసుపు పంట పనుల కోసం వెళ్తున్నారన్నారు. ఈ క్రమంలో ఓ చోట ద్విచక్రవాహనం ప్రమాదానికి గురై ఇద్దరు వ్యక్తులు పడి ఉన్నారు. వారిని వెంటనే బొలెరో వాహనంలో ఎక్కించుకుని ఆస్పత్రికి తరలిస్తుండగా, చింతమాను సమీపంలోని ఎస్ టర్నింగ్ మలుపు వద్ద వీరి బొలెరో వాహనం అదుపుతప్పి బోల్తా పడిందని తెలిపారు. ఈ ప్రమాదంలో మానికింది మహాలక్ష్మి, సుంకమ్మ, మల్లెపోగు సుంకమ్మ, మేకల లక్ష్మీదేవి, మరియమ్మ, జూటురు సావిత్రి, గద్దల విజయలక్ష్మి, పుష్పావతి, సిరి పూరి లక్ష్మీదేవి 9 మంది కూలీలకు తీవ్ర గాయాలు కాగా, పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వారిని 108 వాహనాల్లో చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై విచారణ చేపట్టామని ఎస్సై తెలిపారు.

# సురక్ష సేవా ముసుగులో మెడికల్ నిర్వహణ

**ఏ విద్యార్హత లేకుండా ప్రజలకు పరీక్షలు**

**ఉచితం అంటూ 30 రూపాయలు వసూలు**

**శిబిరానికి అనుమతులు తీసుకున్నామంటూ సమాధానాలు**





**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని మౌలాలి స్వామి దర్గా వద్ద సురక్ష లైఫ్ కేర్ సొసైటీ సేవ ముసుగులో ఎలాంటి విద్యా అర్హత లేకుండా మందులు పంపిణీ చేస్తున్నారని ప్రజలు తెలిపారు. రెండు రోజులుగా హెల్త్ న్యూట్రియేషన్ ఫుల్ బాడీ అనలైజర్ క్యాంప్ అని, ప్రజల వద్ద రూ.30 రూపాయలు వసూలు చేస్తున్నారని తెలిపారు. ఫ్రీ క్యాంపు అని డబ్బులు ఎందుకు వసూలు చేస్తున్నారని, ఎవరైనా ప్రశ్నిస్తే మాకి అధికారులు అనుమతులు ఇచ్చారు అందుకే మేము నిర్వహిస్తున్నామని పొంత లేని సమాధానం చెబుతున్నారని పేర్కొన్నారు. ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలన్న ఒక ఎంబిబిఎస్ లేదా ఎండి విద్యార్హత కలిగిన వైద్యులు ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కానీ ఇక్కడ ఏ విద్యా అర్హత లేక ఏఎన్ఎం, డిగ్రీ చదివిన వాళ్లే వైద్య పరీక్షలు నిర్వహించడం పలు విమర్శలకు తావిస్తుంది. పరీక్షలు నిర్వహించి వీరు వెళ్లిపోయినాక ప్రజలకు ఏమైనా జరగరానిది జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని పలువురు చర్చించుకుంటున్నారు. మండలంలోని అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

# మనోజ్ హత్యపై మండుతున్న ఆగ్రహం నిందితులపై కఠిన చర్యల డిమాండ్

**మనోజ్ హత్యకు న్యాయం కోరుతూ భారీ నిరసన**

**మనోజ్ హత్య కేసు: రౌడీ షీట్లు, జిల్లా బహిష్కరణకు వడ్డెర సంఘం డిమాండ్**

**హంతకులకు కఠిన శిక్షలు కావాలి కలెక్టరేట్ ముట్టడించిన వడ్డెర సంఘం**

**న్యాయం కోసం నిరసన గళం మనోజ్ హత్యపై కర్నూలు కలెక్టరేట్ దద్దరిల్లింది**

**మనోజ్ హత్య కేసు: ప్రభుత్వ ఉద్యోగుల డిస్మిస్ డిమాండ్‌తో భారీ ఆందోళన**





**హోళగుంద పల్లె వెలుగు ఏప్రిల్ 27**

ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన వడ్డే ఈడుగోటీ మనోజ్ కుమార్ హత్య ఘటనపై ఆగ్రహం చెలరేగింది. ఆంధ్రప్రదేశ్ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో కర్నూలు కలెక్టరేట్ వద్ద భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. హత్యకు బాధ్యులైన ముద్దాయిలపై కఠిన చర్యలు తీసుకోవాలని, రౌడీ షీట్లు ఓపెన్ చేయాలని, జిల్లా బహిష్కరణ విధించాలని సంఘ నాయకులు డిమాండ్ చేశారు. సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల లక్ష్మీకాంతయ్య నాయకత్వం వహించారు. ఆయన మాట్లాడుతూ, ఇటీవల ఓర్వకల్లు మండలం ఉయ్యాలవాడ గ్రామంలో మనోజ్ కుమార్‌ను అదే గ్రామానికి చెందిన ఎరుకల వంశీతో పాటు అతని కుటుంబ సభ్యులు, బంధువులు కలిసి కత్తులతో దాడి చేసి ఈనెల 23వ తేదీ రాత్రి కిరాతకంగా హత్య చేసినట్లు తెలిపారు. ఈ ఘటనను ఖండిస్తూ నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే, హత్యలో పాల్గొన్న ప్రభుత్వ ఉద్యోగులను వెంటనే ఉద్యోగాల నుంచి తొలగించాలని, మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని, ఆర్థిక సహాయం అందించాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి నంద్యాల జిల్లా కర్నూలు జిల్లా నుంచి కాకుండా రాష్ట్ర జాతీయ నాయకులు హాజరయ్యారు.. జాతీయ నాయకులు మల్లె కృష్ణ. శిల్పి సుబ్బరాయుడు.. కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎల్బండ రవి.. నంద్యాల జిల్లా అధ్యక్షుడు గోగుల చక్రధర్.. నంద్యాల జిల్లా కన్వీనర్ పలుకూరు వ ల్లెపు శంకర్.. వడ్డెర సంఘం నాయకులు బత్తుల ఎల్ల శివుడు చెల్లా వెంకటేశ్వర్లు. కుంచపు రామకృష్ణ. గుంజ వెంకటస్వామి. ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన ఈడుగోటి మహేష్ వెంకటేష్... డోన్ నాగరాజ్. బాల నరసింహులు. మృతుని భార్య వెంకటేశ్వరి.... మృతుని తల్లి లలితమ్మ .. చింతలపల్లి లక్ష్మీకాంత్. గోగుల అయ్యన్న..జానకి రాముడు. బత్తుల మల్లేశ్వరి. ఈడిగోటీ తిరుపతయ్య.. వెల్దుర్తి షాకీర్.. వెల్దుర్తి సునీల్... మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం





**కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 121 ఫిర్యాదులు.**

**పల్లెవెలుగు కర్నూలు క్రైమ్.**

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్క రించాలని పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ. కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ గారి క్యాంపు కార్యాలయంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్య క్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్య క్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దా రులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమ స్యలను అడిగి తెలు సుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరి ష్కార వేదిక కార్యక్ర మానికి ఈ రోజు మొత్తం 121 ఫిర్యా దులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని 1) కోడుమూరు కు చెందిన వీరేష్ విద్యుత్ శాఖలో వాచ్ మెన్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి రూ .1 లక్ష 50 వేలు తీసుకొని మోసం చేశాడని, బంగారం తాకట్టు పెట్టి డబ్బులు అప్పు తీసుకొచ్చి ఇచ్చానని ఇంతవరకు ఉద్యోగం ఇప్పిం చలేదు, డబ్బులు తిరిగి ఇవ్వడం లేదని మిడుతూరు మండలం, రోళ్ళ పాడు గ్రామానికి చెందిన శివుడు ఫిర్యాదు చేశారు. 2) మంచి జీతం వచ్చే గవ ర్నమెంట్ లేదా ప్రైవేట్ ఉద్యోగం ఇప్పి స్తానని చెప్పి రూ. 40 లక్షలు తీసుకొ ని నన్ను మోసం చేసిన ఉపేంద్ర ఏ శివ పై చర్యలు తీసుకోవాలని కర్నూలు, కల్లూరు మండలం, హేమలత నగర్ చెందిన ప్రవీణ్ కుమార్ ఫిర్యాదు చేశారు. 3) ఎల్ఐసి ఏజెంట్ అని చెప్పి, నన్ను నమ్మించి, గుర్తు తెలియని వ్యక్తి నా అకౌంట్ నుండి రెండు దఫాలుగా రూ. 95 ,990 డెబిట్ చేసి మోసం చేశాడని ఆస్పరి మం డలం, కారుమంచి గ్రామానికి చెందిన గురుకరణ ఫిర్యాదు చేశారు. 4) నా పంట అమ్మగా వచ్చిన రూ. 3 లక్షలు యూనియన్ బ్యాంక్ లోని మా అల్లుడి అకౌంట్ లో ఉంచాము . అయితే ఆ బ్యాంకు అకౌంటు హ్యాక్ అయిందని సైబర్ క్రైమ్ వారిని కల వడం జరిగింది పంజాబ్ , హర్యానా వారు హ్యాక్ చేశారని న్యాయం చేయా లని, రిక వరీ చేయాలని కర్నూలు ఈ.తాండ్ర పాడు గ్రామానికి చెందిన మహేంద్ర ఫిర్యాదు చేశారు. 5)నా భర్త బాల కృష్ణ నన్ను ఇంటి నుండి బయట కు గెంటివేశాడని, నాకు తెలియ కుండా రెండో పెళ్లి చేసుకున్నాడని న్యాయం చేయాలని కర్నూలు, ధర్మపేటకు చెందిన రేణుక ఫిర్యా దు చేశారు. 6) నేను పసుపుల పశు సంవర్ధక శాఖలో అటెం డర్ గా పనిచేస్తున్నాను. పెద్దల నుండి వచ్చిన ఆస్తి 5 సెంట్ల భూమి ఉన్నది. నాకు ఇద్దరు కుమారులు ఉన్నారు. 5 సెంట్ల భూమిని పెద్ద కుమారుడే ఆక్రమిం చుకోవాలని చిన్న కుమారుడికి ఇవ్వ కుండా రిజిస్ట్రేషన్ చేయించాలని ఒత్తి డికి గురి చేస్తున్నాడని పెద్ద కుమారుడి పై చర్యలు తీసుకోవాలని కర్నూల్, భూపా ల్ నగర్ కు చెందిన రమణ బాయి ఫిర్యాదు చేశారు. 7)పొలం విషయంలో బెదిరిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకో వాలని నందవరం మండలం, నాగలదిన్నె గ్రామానికి చెందిన భీమేష్ ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదు లన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చే స్తామని, సమస్యలను త్వరితగ తిన పరిష్కరిస్తామని ఈ సంధ ర్భంగా కర్నూలు ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా , సిఐలు శివ శంకర్, మస్తాన్ వలి పాల్గొన్నారు.

# కాకాని రామ్మోహన్ రావుకు నివాళులు అర్పించిన-డాక్టర్ కాకాని తరుణ్




**కాకాని ఆశయ సాధన సమితి అధ్యక్షులు డాక్టర్ కాకాని తరుణ్**

**మాజీమంత్రి మరియు ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు కాకాని వెంకటరత్నం తనయుడు కాకాని రామ్మోహన్ రావు 21వ వర్ధంతి నేడు పేద ప్రజలకు పండ్లు పంపిణీ చేసిన కాకాని తరుణ్**

**ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ బ్యూరో చీఫ్ ఏప్రిల్ 27పల్లె వెలుగు**

దివంగత కాకాని రామోహన్ రావు 21వ వర్ధంతిని పురస్కరించుకుని, 2026 ఏప్రిల్ 27న, కాకాని ఆసయ సాధన సమితి పేద ప్రజలతో కలిసి విజయవాడలోని కాకాని సర్కిల్ వద్ద నిరుపేదలకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా, కాకాని రామోహన్ రావు కుమారుడు మరియు ఖూఖూ చైర్మన్ అయిన డాక్టర్ తరుణ్ కాకాని మాట్లాడుతూ, దివంగత కాకాని వెంకటరత్నం, కాకాని రామ్ మోహన్ రావు మరియు తరుణ్ కాకానితో కూడిన ప్రస్తుత తరం, కాకాని వారసులు ప్రజా సేవలో నిరంతరం ముందున్నారని వ్యాఖ్యానించారు. గత దశాబ్ద కాలంగా, ఎన్టీఆర్ మరియు కృష్ణా జిల్లా పరిపాలనతో కలిసి కేఏఎస్ఎస్ సంస్థ బుడమేరు వరద బాధితుల కోసం సీఎం సహాయ నిధికి విరాళం ఇవ్వడం, బందర్ రోడ్డులోని కాకాని లైబ్రరీకి ఏసీ, వాటర్ కూలర్, డిస్ప్లే బోర్డులు, కంప్యూటర్లు వంటి నిత్యావసర వస్తువులను అందించడం, జి. కొండూరులోని ఎస్సీ గురుకులానికి పరుపులు విరాళంగా ఇవ్వడం, ప్రతి సంవత్సరం కీలక కూడళ్లలో చలివేంద్రం నీటి, మజ్జిగ పాయింట్లను ఏర్పాటు చేయడం, బెంజ్ సర్కిల్ వద్ద కాకాని వెంకటరత్నం విగ్రహాన్ని సొంత నిధులతో పునరుద్ధరించడం వంటి అనేక ఇతర సేవా కార్యక్రమాలలో నిమగ్నమై ఉందని ఆయన గుర్తు చేశారు.

# పెట్రోల్, డీజిల్ కొరత ఉండదు ఆందోళన వద్దు



**-గడివేముల తాసిల్దార్ వెంకటరమణ, ఎస్సై నాగార్జున రెడ్డి, అగ్రికల్చర్ ఏవో పవన్ కుమార్**

**-గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**




నంద్యాల జిల్లా గడివేముల మండల పరిధిలో ఉన్న పెట్రోల్ బంకుల్లో పెట్రోల్, డీజిల్ కొరత లేదని, వాహనదారులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని గడివేముల తాసిల్దార్ వెంకటరమణ, రెవెన్యూ సిబ్బంది, ఎస్ఐ నాగార్జున రెడ్డి మండల పరిధిలోగల పెట్రోల్ బంకులలో సోమవారం పెట్రోల్ బంకులను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెట్రోల్ బంకులను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. నిల్వలు మరియు సరఫరా వివరాలను పర్యవేక్షించేందుకు ప్రతి బంక్ వద్ద రెవెన్యూ సిబ్బందిని పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. పెట్రోల్ బంకులకు క్యాన్లు, డబ్బాలు లేదా బ్యారెల్స్ పట్టుకొచ్చే వారికి ఇంధనం విక్రయించకూడదని బంకు యాజమాన్యాలను తగు సూచనలు తెలపారు, జిల్లా అధికారుల ఆదేశాలను వారి ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై ప్రభుత్వం తగు చర్యలు చేపట్టనుంది తెలిపారు. గ్రామ ప్రజలలో పెట్రోలు రాదన్న అపోహతో కొంతమంది అక్రమంగా డీజిల్ ,పెట్రోలు అక్రమంగా నిల్వను ఉంచడం వలన కృత్రిమ కొరత ఏర్పడి రైతులు కొంతమేరకు ఇబ్బంది పడవలసి వస్తుంది, రైతుకు ఎంత అవసరమో తగు డీజిల్ తీసుకెళ్లి వినియోగించుకుంటే సరిపోతుంది అక్రమ నిల్వలు ఉంచినట్టు తగు సమాచారం వస్తే వాటిని సీజ్ చేసి తగు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వెంకటరమణ, మరియు వారి సిబ్బంది అగ్రికల్చర్ పవన్ కుమార్ గడివేముల ఎస్సై సి సి నాగార్జున రెడ్డి పాల్గొన్నారు.

# జిల్లాలో రాత్రి వేళల్లో విస్తృతంగా విజిబుల్ పోలీసింగ్








**ప్రజల భద్రతకు కట్టు దిట్టమైన చర్యలు .**

**పల్లెవెలుగు కర్నూలు క్రైమ్.**

జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదే శాల మేరకు కర్నూలు జిల్లాలోని అన్ని సబ్‌డివిజన్‌లు, పోలీస్ స్టే షన్ల పరిధిలలో రాత్రి వేళల్లో కర్నూ లు పోలీసులు విస్తృతంగా విజి బుల్ పోలీసింగ్, తనిఖీలు చేపడు తున్నారు. ఆదివారం అర్ధరాత్రి నుండి తెల్లవారుజాము వరకు రాత్రి గస్తీ, తనిఖీలు, అనుమానిత వ్యక్తుల ఫింగర్ ప్రింట్ చెకింగ్‌లు, “స్టాప్ & వాచ్ అండ్ గో” కార్యక్ర మాలు నిర్వహిస్తున్నారు. అను మానాస్పద వ్యక్తులను, వాహనా లను పకడ్బందీగా తనిఖీలు చేప ట్టారు. రోడ్డు భద్రత, ప్రజల అప్రమ త్తతపై అవగాహన కల్పించారు. వాహనదారులకు భద్రతా సూచ నలు తెలియజేశారు. ప్రజలు అనుమానాస్పద ఘటనలను వెం టనే పోలీసులకు తెలియజేయా లని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిస రిగా పాటించాలని పోలీసులు సూ చించారు. జిల్లాలో విజిబుల్ పోలీ సింగ్‌ను మరింత బలోపేతం చేసి నేరాల నియంత్రణకు కట్టుదిట్ట మైన చర్యలు కొనసాగుతున్నా యని పోలీసు అధికారులు తెలిపారు.

# చిలకల దోనలో త్రాగునీటి సమస్యను తీర్చండి

**డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ఇంజనీరింగ్ కి**
**వినతి పత్రం అందజేసిన**
**దళిత నాయకులు**

**మంత్రాలయం పల్లె వెలుగు ఏప్రిల్ 27**



మంత్రాలయం మండలం చిలకలదోన గ్రామం లోతాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని దళిత నాయకులు డేవిడ్, డేనియల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుంగభద్ర నది నుండి తొమ్మిది కిలోమీటర్ల దూరంలో ఉన్న చిలకలడోన గ్రామంలో ఎండాకాలమైనా, వాన కాలమైన, తాగునీటి సమస్య ఉండడం బాధాకరమైన విషయమని , కాబట్టి మంత్రాలయం నుండి నెదర్లాండ్స్ స్కీం వాటర్ ప్రతిరోజు సరఫరా చేయాలని ఎండాకాలంలో కనీసం త్రాగడానికి ట్యాంకర్ల ద్వారా అయినా నీటిని సరఫరా చేసిగ్రామ ప్రజలలి దహర్తిని తీర్చాలనిఅలాగే నిరుపయోగంగా ఉన్న బోర్లనురిపేర్ చేయించాలని తెలియజేశారు. ఈ విషయంపై స్పందించిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ వారంలోగా తాగు నీటి సమస్యకు పరిష్కారం చుపుతామని ,చిలకల డోనా గ్రామంలో రెండు తాగునీటి బోర్లను వేయిస్తాననిజల జీవన్ మిషన్ ప్రాజెక్టుకింద 1కోటి 80 లక్షల రూపాయలు నిధులు మంజూరు అయ్యవనిత్వరలోనే టెండర్లను వేసితాగునీటి సమస్యకు శాశ్విత పరిష్కారం చేపడతామని హామీ ఇచ్చారు.

# పల్లోలి శేఖర్ బాబు కు మనం ఫౌండేషన్ ప్రశంసా పత్రం

**- వ్యవస్థాపక చైర్మన్ కడప గుండ్ల చక్రవర్తి**

**కొలిమిగుండ్ల విలేకరి (పల్లె వెలుగు న్యూస్ ) రిపోర్టర్ మహేష్ :-**



కొలిమిగుండ్ల గ్రామానికి చెందిన కవి, రచయిత, నటుడు, నాటక దర్శకుడు అయిన పల్లోలి శేఖర్ బాబు కు భారత ప్రభుత్వం నీతి అయోగ్ చే ఆమోదించబడిన మనం ఫౌండేషన్ అధ్వర్యంలో ప్రత్యేక ప్రశంస పత్రం సాఫ్ట్ కాపీ అందజేస్తున్నట్లు మనం ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపక చైర్మన్ కడపగుండ్ల చక్రవర్తి సోమవారం తెలిపారు. ఏప్రిల్ 27వ, తేదీ కార్మిక దినోత్సవం సందర్భంగా మనం ఫౌండేషన్ ఏర్పాటుచేసిన కవితల వ్రాసే కార్యక్రమంలో కవి రచయిత పల్లోలి శేఖర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికులు, కర్షకులు, రైతుల పై వ్రాసిన కవితకు ప్రత్యేకంగా ప్రశంస పత్రం అందిస్తున్నట్లు మనం ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ కడపగండ్ల చక్రవర్తి తెలిపారు. పల్లోలి శేఖర్ బాబు సామాజిక చైతన్యం, అణగారిన ప్రజల జనజీవన పరిస్థితులు, సమాజంలో అసమానతల రూపుమాపుటలో ఇతివృత్తాలుగా కవిత్వం రచిస్తున్నారని ఆయన తెలిపారు. అలాగే ప్రథమ స్వాతంత్ర సమరయోధుడు వీర పాండే కట్ట బ్రహ్మన్న, విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు నాటికలు రచించి ఆ నాటకల్లో బ్రిటిష్ దొర పాత్రలో నటిస్తూ ఉన్నారు. అంతే కాకుండా ఇటీవల సామాజిక చైతన్యం కలిగించే (ఎర్ర సింధూరం ఏడబాయ తల్లి) అనే సాంఘిక సమకాలిన సంచల నాటకానికి సంభాషణలు రచించి, స్క్రీన్ ప్లే దర్శకత్వం వహించి హైదరాబాదు త్యాగరాయ గాన సభలో కూడా ప్రదర్శించారని ప్రేక్షకుల ప్రశంసలు పొందారని అన్నారు. అంతేగాకుండా మే నెల 5వ తేదీన కొలిమిగుండ్ల శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా (ఓం నమో నారసింహ )చారిత్రక నాటకాన్ని స్వయంగా రచించి, స్క్రీన్ ప్లే దర్శకత్వం వహిస్తూ ప్రదర్శన చేస్తూ ఉన్నారని , సాహిత్య సేవ, సామాజిక సేవ చేస్తూ ఉన్న పల్లోలి శేఖర్ బాబు ను మనం ఫౌండేషన్ గుర్తించి ఈ ప్రశంస పత్రాన్ని మంజూరు చేశామని మనం ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ కడపగుండ్ల చక్రవర్తి తెలిపారు. ఈ సందర్భంగా కవి రచయిత పల్లోలి శేఖర్ బాబు మాట్లాడుతూ సాహిత్య రచన, నటన, నాటకాల దర్శకత్వం వహిస్తూ, నాటకాలను, ఔత్సాహిక కళాకారులకు చే ప్రదర్శిస్తూ ఉండటం, కార్మికుల శ్రమ జీవితం పై కవితలుగా రచించి నందుకు మనం ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ కడప గండ్ల చక్రవర్తి గుర్తించి ఈ ప్రశంసా పత్రం అందజేయడం పట్ల మరింత బాధ్యత పెరిగిందని తెలిపారు. మనం ఫౌండేషన్ చైర్మన్ చక్రవర్తికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

# రాజ మహేంద్రవరం ధ్వజస్తంభ మహోత్సవంలో పాల్గొన్న ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ









**రాజమండ్రి బ్యూరో చీఫ్ ఏప్రిల్ 27 పల్లె వెలుగు**

ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా నిలిచిన రాజమహేంద్రవరం శ్రీ ఉమా మార్కండేయేశ్వర స్వామి వారి దేవస్థానం నూతన ధ్వజస్తంభ ఊరేగింపు మహోత్సవము భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా జరిగింది సోమవారం నాడు జరిగిన ఈ పవిత్ర కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొన్నారు స్థానిక శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సాంప్రదాయ బద్ధంగా నిర్వహించిన ఈ మహోత్సవం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది వేదమంత్రోచ్చరణలు మంగళ వాయిద్యాలు నడుమ సాగిన ధ్వజస్తంభ ఊరేగింపు నగరానికి ఆధ్యాత్మిక కాంతిని చేకూర్చింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే ఇటువంటి పుణ్య కార్యాలలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మన ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యతని ఆమె పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ ఆవిర్భావం సందర్భంగా జెండాను ఆవిష్కరించిన బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గుగులోత్ వీరు నాయక్

**కేసముద్రం, ఏప్రిల్ 27**



:కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో బిఆర్ఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం బిఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ ల ఆదేశాల మేరకు పార్టీ నాయకులతో కలిసి పట్టణ అధ్యక్షుడు గుగులోత్ వీరు నాయక్ బిఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీరు నాయక్ మాట్లాడుతూ కేసముద్రం మున్సిపాలిటీ ప్రజలకు, పార్టీ శ్రేణులకు బిఆర్ఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరగాలని ఉద్యమ నేత, రథసారథి కేసీఆర్ బీఆర్ఎస్‌ను స్థాపించారని అన్నారు. ఎన్నో ఏళ్ల పోరాటంతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర లక్ష్యం నెరవేరిందన్నారు. అధికార గర్వంతో ఉన్న ఆనాటి కాంగ్రెస్ సర్కార్ మెడలు వంచి రాష్ట్ర సాధన కోసం కృషి చేసి, కుట్రలు ప్రలోభాలతో ఉద్యమాన్ని ఆపాలని కాంగ్రెస్ చూసిందని, రాష్ట్రం సిద్ధించాక కేసిఆర్ నాయకత్వంలోనే అభివృద్ధి సాధ్యమైందన్నారు. 10 ఏళ్లల్లో బీఆర్ఎస్ సర్కార్ ఎన్నో సమస్యల్ని పరిష్కరించి ప్రజల గుండెల్లో బిఆర్ఎస్ నిలిచిపోయిందని పేర్కొన్నారు. కేసీఆర్ ఆధ్వర్యంలో అలుపెరుగని పోరాటం చేసి తెలంగాణను సాధించుకోవడంతో పాటు అభివృద్ధి సంక్షేమంలో తెలంగాణను దేశంలోనే ముందు వరుసలో నిలిపడం జరిగిందన్నారు. 'ఉద్యమం నుంచి పుట్టిన పార్టీకి ప్రజలే బలం.. ప్రజలే భవిష్యత్తు' బీఆర్ఎస్ 26 ఏళ్ల సేవలను స్మరించుకుంటూ, భవిష్యత్తులో మరింత శక్తివంతంగా ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నజీర్ అహ్మద్, మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు జాటోత్ హరీష్ నాయక్, రాష్ట్ర నాయకులు ఊకంటి యాకూబ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి ఆగే మంజుల వెంకన్న, ప్రస్తుత కౌన్సిలర్లు ఆగే రాము, పాయిరాల శరత్, రావుల వినయ్ రెడ్డి, బానోత్ వెంకన్న నాయక్, నల్ల కిరణ్, బిర్రు వెంకన్న, గుగులోతు బద్రు, గొట్టం సుభాష్, భీమ నాయక్, గుణగంటి అశోక్, రుద్ర శ్రీకాంత్, బానోత్ తారాసింగ్, బాదావత్ శ్రీను, బాదావత్ పవన్ కళ్యాణ్, రవీందర్, వంగాల అశోక్, బిజీ పట్నాయక్, ధరావత్ శోభన్, సరికొండ ప్రశాంత్, అనిల్, బాదావత్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులను సమన్వయంతో చేపట్టండి









**- కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

**- పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

పారిశుద్ధ్య సిబ్బంది సమన్వయంతో పనిచేసినప్పుడే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అన్నారు. సోమవారం ఆయన రైల్వే స్టేషన్ రోడ్, రాజ్ విహార్, సి. క్యాంపు, లక్ష్మీనగర్, ఏ. క్యాంపు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. 5వ డివిజన్ కార్యాలయంలో సిబ్బంది హాజరు పరిశీలించారు.కార్మికులు తప్పనిసరిగా ఉదయం 05:30 గంటలకల్లా విధుల్లో హాజరవాలని, యూనిఫాం ధరించడం తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికులు, కార్యదర్శులు, ఇన్‌స్పెక్టర్లు పరస్పర సమన్వయంతో పని చేయాలని, అవసరమైన సందర్భాల్లో ఇతర డివిజన్ల సిబ్బంది, విభాగాలతో సైతం సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పైనుంచి ఇచ్చిన ఆదేశాలను క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలు చేయించడం ఇన్‌స్పెక్టర్ల బాధ్యత అని కమిషనర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు ఆర్.రాజు, మునిస్వామి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పార్టీ నుండి టిడిపిలో చేరికలు









**ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సమక్షంలో 500 మంది చేరిక**

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 27**

ఎమ్మిగనూరు పట్టణంలోని కటికె గేరి ప్రాంతానికి చెందిన 9, 10, 11వ వార్డులు మరియు 144, 145, 146, 147, 149, 150 బూత్‌ల పరిధిలోని సుమారు 500 మంది వైఎస్సార్‌సీపీ మరియు ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై టీడీపీలో చేరుతున్నామని తెలిపారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి మద్దతు తెలుపుతూ ముందుకు వస్తున్నామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి వారందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ మాల వెల్ఫేర్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ సభ్యులు పోతురాజు రవికుమార్, మార్కెట్ యార్డు చైర్మన్, ఎమ్మిగనూరు కోపరేటివ్ స్టోర్స్ చైర్మన్, పట్టణ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆవిర్భావం సందర్భంగా గులాబీ జెండావిష్కరించిన కౌన్సిలర్లు





కేసముద్రం, ఏప్రిల్ 27 పల్లె వెలుగు

:కేసముద్రం మున్సిపల్ పరిధిలోని 7, 10 వార్డుల్లో సోమవారం బిఆర్ఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 7వ వార్డులో కౌన్సిలర్ రావుల వినయ్, 10 వార్డులో కౌన్సిలర్ మేకల శారద సురేష్ లు గులాబీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన కోసం 2001 లో మాజీ ముఖ్య మంత్రి కేసిఆర్ అధ్యక్షతన పురుడు పోసుకుని 14 సంవత్సరాల అలుపెరుగని పోరాటాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను, రాజకీయ పార్టీలను ఏక తాటిపై తీసుకువచ్చి స్వరాష్ట్ర తెలంగాణ రాష్ట్ర కలను నెరవేర్చిందన్నారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్రంలో కుట్రలు, కుతంత్రాలను పటాపంచలు చేస్తూ సంక్షేమ, అభివృద్ధి పనులతో దేశంలో ప్రథమ స్థానాన్ని సాధించేలా చేసిన ఘనత బిఆర్ఎస్ దేనన్నారు. మూడవసారి తృటిలో అధికారం కోల్పోవడంతో ప్రజలు ప్రస్తుత ప్రభుత్వంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలని, బిఆర్ఎస్ జిందాబాద్ అంటూ నినదిస్తూ మిఠాయిలు పంచి పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, నాయకులు సట్ల శ్రీను, గుతుప రమేష్, జూకంటి కుమార్, గాజగొని వీరన్న, తోట శ్రీను, తోట నాగయ్య, కముటం శ్రీరంగం, బాషబోయిన వెంకన్న, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిత్రుడి వైద్య చికిత్స కోసం రూ.40 వేల ఆర్థిక సహాయం





కేసముద్రం, ఏప్రిల్ 27 పల్లె వెలుగు ఏప్రిల్ 27

:ఆపదలో ఉన్న స్నేహితుని చూసి, తన వైద్య ఖర్చుల కోసం రూ.40 వేల ఆర్ధిక సహాయం అందించి ఆదర్శంగా నిలిచారు కల్వల గ్రామానికి చెందిన 2014-15 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 10వ తరగతి మిత్రులు. కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధ పడుతున్న కందిపాటి నాగరాజు హైదరాబాదు నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని, తమ స్నేహితుడిని కాపాడుకోవాలని అందరూ కలిసి రూ.40 వేలను సమకూర్చి సోమవారం నాగరాజు మిత్రులు లింగాల సాయి, మహేష్, రాకేష్, కిరణ్ లు హాస్పిటల్ లో ఆర్థిక సహాయం అందజేశారు.

## ఘనంగా బిఆర్ఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**గులాబిజెండాను ఎగరేసిన బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు.**

**రాబోయే భవిష్యత్ బిఆర్ఎస్ దే: బిఆర్ఎస్ నాయకులు.**

కేసముద్రం, ఏప్రిల్ 27



రాబోయే భవిత్యత్ ఎన్నికల్లో బిఆర్ఎస్ దే విజయమని, మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వ ఏర్పాటుతో ప్రజా సంక్షేమానికి పాటుపడతానని బిఆర్ఎస్ మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు తెలిపారు. సోమవారం బిఆర్ఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్ర కార్యాలయంతో పాటు, మున్సిపల్ వార్డులు, కేసముద్రం స్టేషన్, మండలంలోని గ్రామాలలో గులాబీ జెండాను నాయకులు ఎగరేసి తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. మండల కార్యాలయంలో మండల అధ్యక్షుడు మొహమ్మద్ నజీర్ అహ్మద్ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ పతాక ఆవిష్కరణ చేసి, అమరులకు నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చాలా కృషి చేశారని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని సాధించారు సాధించినా, జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బిజెపిలు కేసీఆర్ పై విమర్శలు చేస్తున్నారు. ఈరోజు తెలంగాణ రాష్ట్ర సాధన లేకుంటే రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలన కొనసాగించే వారా అని ప్రశ్నించారు. కెసిఆర్ పై విమర్శలు చేస్తే సూర్యుని మీద దుమ్ముబోసినట్టేనని, అది తిరిగి వారి మొఖంపైనే పడుతుందన్నారు. ఇలాంటి విమర్శలు మాని ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కొరకు పరిపాలన కొనసాగించాలని కోరారు. రైతులు పడే కష్టాలు ఇంత అంత లేవు, వారి కష్టాలను తీర్చి రైతులకు ఊరట కల్పించాలని డిమాండ్ చేశారు. మొక్కజొన్న రైతులు కేసముద్రం మార్కెట్ చుట్టూ ట్రాక్టర్లు పెట్టుకొని పడిగాపులు కాస్తున్నారు, వారికి త్వరగా కొనుగోలు చేసి వారి కష్టాన్ని దూరం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, టౌన్ పార్టీ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, ఊకంటి యాకుబ్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు వినయ్ రెడ్డి, ఆగే రాము, పాయిరాల శరత్, ఏర్పుల కుమారస్వామి, జి.రమేష్, తారా సింగ్, భానోత్ వెంకన్న, తోట శ్రీను, శ్రీరంగం, బిర్రు వెంకన్న, కాసు సాయి, భానోత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కు పోటెత్తుతున్న మొక్కజొన్న

**మార్కెట్ ముందు బారులు తీరిన మొక్కజొన్న ట్రాక్టర్లు.**

**బస్తాలు అందక, లారీల సమస్యతో రైతుల ఇబ్బందులు.**

**మొక్కజొన్న రైతు సమస్యలు తీర్చాలని కలెక్టర్ ను కోరిన మార్కెట్ చైర్మన్.**





కేసముద్రం, ఏప్రిల్ 27 పల్లె వెలుగు

:కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కు మొక్కజొన్న ట్రాక్టర్లు పోటెత్తుతున్నాయి. సోమవారం మార్కెట్ ముందు నుండి చిన్న మిల్లు వరకు ట్రాక్టర్లు బారులు తీరాయి. ప్రస్తుతం మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన మొక్కజొన్న బస్తాలతో కేసముద్రం మార్కెట్ యార్డ్ పూర్తిగా నిండిపోయి ఉన్నందున, మార్క్ ఫెడ్ కు అమ్మదలచిన మొక్కజొన్న రైతులు ఎవరు కూడా తదుపరి తేదీ ప్రకటించే వరకు తమ వ్యవసాయ ఉత్పత్తులను తమ ఇంటి వద్ద లేదా కల్లాల వద్ద భద్రపరచుకోవాలని, ప్రస్తుతం అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని, మొక్కజొన్నను ట్రాక్టర్ల ద్వారా మార్కెట్ యార్డుకు తీసుకురావద్దని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి రైతులను కోరారు. ప్రస్తుతం వ్యవసాయ మార్కెట్ లో ఏర్పాటు చేసిన మార్క్ ఫెడ్ మొక్కజొన్న కొనుగోలు కేంద్రం లో నెలకొన్న సమస్యలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యల విషయమై సోమవారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ను మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా రైతు సంఘం నాయకులతో కలిసి విజ్ఞప్తి చేశారు. లారీల కొరతతో రైతుల సరుకు కాంటా పూర్తి చేసుకుని ఎగుమతుల కొరకు వేచి చూడడం వల్ల మార్కెట్ యార్డు పూర్తిగా బస్తాలతో నిండి పోయిందని, రైతులు తమ వంతు కొరకు రైతులు పడిగాపులు కాస్తున్నారని, ఖాళీ గోనెసంచుల కొరత తదితర విషయాలను కలెక్టర్ కు విన్నవించారు. రైతుల సమస్య పరిష్కారం కొరకు ప్రాంతాలు, గ్రామాల వారీగా సబ్ సెంటర్ల ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. సహనం కోల్పోయిన రైతులు మార్క్ ఫెడ్ కాదని వ్యాపారులకు తక్కువ ధరకే అమ్ముకోవడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారు. మొక్కజొన్న రైతుల సమస్యకు అధికారులు త్వరగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## వ్యసనాలు వద్దు - క్రీడలే ముద్దంటున్న ఎల్ బి స్పోర్ట్స్ క్లబ్



కేసముద్రం, ఏప్రిల్ 27 పల్లె వెలుగు ఏప్రిల్ 27

నేటి బాలలే రేపటి పౌరులని ఉప్పరపల్లి పరిసర ప్రాంతాల్లోని పిల్లలు, యువత గంజాయి లాంటి భయంకరమైన వ్యసనాలకు దూరంగా ఉండి శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం కోసం క్రీడలను ఎంచుకోవాలని ఎల్బి స్పోర్ట్స్ క్లబ్ ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తూ ఆరోగ్యమైన సమాజ నిర్మాణానికి, సమాజ శ్రేయస్సు కోసం ముఖ్యంగా యువత కోసం అహర్నిశలు కృషి చేస్తుందని ఎల్ బి స్పోర్ట్స్ క్లబ్ నిర్వాహకులు తెలిపారు. గంజాయి కి స్వస్తి - ఆరోగ్యమే ఆస్తి, మత్తుకు బానిసకాకు - నీ జీవితాన్ని నాశనం చేసుకోకు, మైదానంలో చెమటలు చిందిద్దాం - మత్తు రక్కసిని తరిమేద్దాం, ఆటలతో ఆరోగ్యం - గంజాయితో అనారోగ్యం, నీ భవిష్యత్తు నీ చేతిలోనే - వ్యసనాల జోలికి వెళ్ళకు, పిల్లల ప్రవర్తనలో మార్పులను గమనిస్తూ ఉండాలని, ఖాళీ సమయంలో పిల్లలను క్రీడల వైపు మళ్ళించి, చెడు స్నేహాలకు దూరంగా ఉండేలా చూడాలని పిలుపునిచ్చారు. ఎల్ బి స్పోర్ట్స్ క్లబ్ ఉప్పరపల్లి సభ్యులు లాల్ బహదూర్ స్కూల్ ఉప్పరపల్లి కరస్పాండెంట్ జోగు డాంగయ్య, ఎలబోయిన శ్రీనివాస్, శాగంటి రాములు, అల్లి రమేష్, పరకాల మురళి, శాగంటి శ్రీనివాస్, పబ్బతి రాజేందర్, ఆవుల చందు, ఆవుల రాకేష్, రఘు, వర్షిత్ నందు తదితరులు పాల్గొన్నారు.

## చైల్డ్ సేఫ్టీ, డ్రగ్స్ నివారణ వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

మహబూబాబాద్, ఏప్రిల్ 27



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న 5 చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూట్ లో 127 మంది పిల్లలు చదువుతున్నారని, అందులో సోమవారం ఏడుగురు విద్యార్థినీలకు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆరోగ్యశ్రీ, కులము, నివాసము విద్యార్హతలకు సంబంధించిన వివిధ సర్టిఫికెట్లు అందజేశారు. అలాగే క్యారం, క్రికెట్, టెన్నిస్, షటిల్ కు సంబంధించిన క్రీడ సామాగ్రిని అందజేశారు. చైల్డ్ కేర్ హోమ్ లో ఉన్న పిల్లలు చదువుతో పాటు క్రీడల్లో, సామాజిక అంశాలలో ముందుండాలని సూచించారు. అంతకు ముందు హోమ్ లోని పరిసరాలను పరిశీలించి తగు సూచనలు, సలహాలు జారీ చేశారు. పిల్లలకు రుచికరమైన ఆహారాన్ని అందించాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా రక్షణ కల్పించాలని, ప్రతినిత్యం షెడ్యూలు ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించి, సామాజిక అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. హోమ్ లో ఉన్న పిల్లలు అక్షిత, ఎస్తేర్, అక్షర, నందిని తదితరులతో మాట్లాడుతూ చైల్డ్ కేర్ హోమ్ లో అందిస్తున్న సౌకర్యాల వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. పిల్లలతో సరదాగా గడిపిన కలెక్టర్ వివిధ అంశాలలో ప్రతిభ ఘనపరిచిన పిల్లలను అభినందించారు. వారితో కరచలనం చేస్తూ ఉత్తేజం నింపారు. పిల్లలకు డ్రగ్స్, హెల్మెట్, రోడ్డు భద్రత, హెల్త్, ఎడ్యుకేషన్, సానిటేషన్, న్యూట్రిషన్ లపై అవగాహన కల్పించాలని, ఎలాంటి చెడు అలవాట్లు దరిచేరకుండా జాగ్రత్త వహించాలని, మే రెండు వరకు జరిగే కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ అధికారిని సబిత, సిడిపిఓలు శిరీష, రాజ్యలక్ష్మి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు ఆటపాటల్లో రాణించేలా చూడాలి

తంగళ్లపల్లి, ఏప్రిల్ 27



పిల్లలు చదువుతో పాటు ఆటల్లో రాణించేలా చూడాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. తంగళ్లపల్లి మండలం మండేపల్లి ప్రభుత్వ పాఠశాల అవరణలో మహిళ శిశు సంక్షేమ శాఖ, పోలీస్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, విద్యా శాఖాల అధ్వర్యంలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా బాలల భద్రత, డ్రగ్స్ రహిత తెలంగాణ వారోత్సవాలను నిర్వహించారు. విద్యార్థులకు ఆటల పరికరాలు పంపిణీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లడుతూ పది శాఖల అధ్వర్యంలో మార్చి 6వ తేదీ నుంచి జిల్లాలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పిల్లల భద్రత, అభివృద్ధి భాధ్యత విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులదేనని అన్నారు. కుటుంబ రక్షణ కోసం వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాలకు నీటి శుద్ధి యంత్రాలు, ఆట పరికరాలు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. యువత డ్రగ్స్కు దూరంగా ఉండా లని అన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్రచారి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, జిల్లా వైద్యాధికారి రజిత, తహశీల్దార్ విజ య ప్రకాశ్రావు, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, స్థానిక సర్పంచ్ గాధగోని సాగర్, సీడీపీవో ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు, పిల్లల భద్రతకు 'స్పందన' బృందాలు

- టెలంగాణ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ప్రారంభం
- 24 గంటలు పనిచేసే తక్షణ రక్షణ వ్యవస్థ
- డ్రగ్స్ నియంత్రణ, సమాజ భాగస్వామ్యంపై దృష్టి




**హైదరాబాద్, ఏప్రిల్ 27 పల్లె వెలుగు**

మహిళలు, పిల్లల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. మహిళల భద్రత కోసం ఇప్పటికే అమలు చేస్తున్న షీ టీమ్స్, స్టాండ్ విత్ హర్ కార్యక్రమాల సరసన కొత్తగా 'స్పందన' తక్షణ రక్షణ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా టెలంగాణ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి స్పందన వాహనాలకు ముఖ్యమంత్రి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం నగర పోలీసు అధికారులు, పీస్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ మహిళ తన కాళ్ల మీద తాను నిలబడాలంటే భద్రత అత్యంత అవసరమని అన్నారు. మహిళలు చదువు, వ్యాపారం స్వేచ్ఛగా కొనసాగించగలిగితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మహిళలపై వేధింపులను పూర్తిగా అరికట్టాలని సూచిస్తూ, స్వచ్ఛంధ సంస్థలు, పీస్ కమిటీలు కూడా సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని కోరారు. సమాజంలో వివక్షకు గురయ్యే మహిళలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. స్పందన బృందాలు బాధితుల వద్దకు వెంటనే చేరుకుని మొదట మానసిక ధైర్యాన్ని కల్పించి, అనంతరం చట్టపరమైన చర్యలు తీసుకుంటాయని తెలిపారు. మహిళల గౌరవాన్ని కాపాడటంలో ప్రభుత్వం, సమాజం కలిసి నిలబడుతాయన్న నమ్మకం కల్పించాలన్నారు. మహిళలపై నేరాలకు కారణంగా మత్తు పదార్థాల వినియోగం పెరుగుతోందని పేర్కొంటూ, డ్రగ్స్ నియంత్రణలో ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ దిశగా ఈగిల్ తెలంగాణ ఫోర్స్ ద్వారా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. డ్రగ్స్ వినియోగం, అక్రమ రవాణా సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. డ్రగ్స్ బారిన పడిన వారి కోసం పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. మహిళల ఆర్థిక స్వావలంబన రాష్ట్ర అభివృద్ధికి కీలకమని పేర్కొంటూ, మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీలు, ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహిళల సాధికారతే రాష్ట్ర ఆర్థిక పురోగతికి పునాది అని ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# ప్రజా సమస్యలపై పోరాడే వారికే టికెట్లు

- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పష్టం
- సభ్యత్వ నమోదు లక్ష్యాలు చేరుకోకపోతే చర్యలు హెచ్చరిక
- రైతుల పరిస్థితిపై కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు
- పార్టీ కమిటీల రద్దు పునర్వ్యవస్థీకరణకు నిర్ణయం

**హైదరాబాద్, ఏప్రిల్ 27**



ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో పోరాడే నాయకులకే వచ్చే ఎన్నికల్లో టికెట్లు ఇస్తామని కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు స్పష్టం చేశారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని లక్ష్యాలకు అనుగుణంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి దిగజారిపోయిందని ఆయన విమర్శించారు. పండిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై ప్రభుత్వం స్పందించడంలో విఫలమైందని ఆరోపించారు. తెలంగాణపై వ్యాఖ్యలు చేసిన తేజస్వీ సూర్యపై కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై కాంగ్రెస్, బీజేపీ నేతలు స్పందించకపోవడాన్ని తప్పుపట్టారు. తమ పార్టీ ఎంపీలు ఉంటే పార్లమెంట్‌లో తీవ్రంగా ప్రతిస్పందించేవారమని పేర్కొన్నారు. హైదరాబాద్ అంశంపై గతంలో ఒత్తిళ్లు వచ్చినప్పటికీ రాజీపడలేదని ఆయన గుర్తుచేశారు. పార్టీ ఓటమిపై ఆత్మపరిశీలన అవసరమని, సభ్యత్వం ఎక్కువగా ఉండటం కంటే నాణ్యత ముఖ్యమని తెలిపారు. సింగరేణి ప్రాంతంలో పార్టీ ఓటమిపై విచారం వ్యక్తం చేస్తూ, ఆరోపణలు చేశారు. ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా రాష్ట్ర కమిటీ మినహా మిగతా అన్ని కమిటీలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల్లో సభ్యత్వ నమోదు చేపడతామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో కార్యకర్తలకు శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. సభ్యత్వ రుసుమును సాధారణ సభ్యత్వానికి రూ.10, క్రియాశీల సభ్యత్వానికి రూ.50గా నిర్ణయించారు. రైతుల పంటల కొనుగోలు, మహిళా రిజర్వేషన్ల అమలుపై పార్టీ తీర్మానాలు ఆమోదించినట్లు తెలిపారు. రైతులకు అండగా నిలవాలని పార్టీ శ్రేణులకు కేసీఆర్ పిలుపునిచ్చారు.

# ప్రజావాణి వినతులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి







**ఉద్యోగులందరూ స్వీయ జనగణనలో తమ వివరాలు నమోదు చేసుకోవాలి.**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్.**

**మహబూబాబాద్, ఏప్రిల్ 27**

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశం మందిరంలో సంబంధిత అన్ని విభాగాల అధికారులతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేని పక్షంలో సంబంధిత విభాగానికి సిఫారసు చేయాలని, ప్రతి దరఖాస్తును పారదర్శకంగా పరిశీలించాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు నిర్వహించిన అన్ని కార్యక్రమాలను అందరూ సమిష్టిగా విజయవంతం చేయడం జరిగిందని, రానున్న రోజుల్లో మరింత పకడ్బందీగా కార్యక్రమాలు నిర్వహించాలనీ, ప్రజావాణి దరఖాస్తులను కూడా పరిష్కరించాలని కోరారు. ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు జరిగే స్వీయ జన గణన కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు తమ పరిధిలో ఉన్న ప్రతి ఉద్యోగులు వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో వివిధ శాఖలలో మొత్తం 179 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. మరిపెడ మండల కేంద్రంలోని సర్వే నంబర్ 264లో గల 2 ఎకరాల 16 గుంటల ప్రభుత్వ భూమిని, నిరుపేదలైన సుమారు 30 మంది పాత్రికేయులకు నివాస గృహాల కోసం కేటాయించాలని మరిపెడ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు. పెండింగ్‌లో ఉన్న భూ మార్పిడి, వారసత్వ హక్కులు, ఇతర ధరణి సంబంధిత సమస్యలను పరిష్కరించాలని పలువురు రైతులు దరఖాస్తు చేసుకున్నారు. కొత్త రేషన్ కార్డుల మంజూరు, ఆసరా పింఛన్ల కోసం అర్హులైన లబ్ధిదారుల నుండి వినతులు అందాయనీ, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, గ్రామీణ ప్రాంతాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణం, తాగునీటి సమస్యలపై ప్రజలు కలెక్టర్‌కు విన్నవించారు. ప్రజావాణి కార్యక్రమం సమయం పూర్తి అయిన అదనంగా రెండున్నర గంటల వరకు దరఖాస్తులతో వేచి ఉన్న ప్రజల యొక్క వినతులను స్వీకరించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మండల కేంద్రాలలోని సంబంధిత అధికారులకు గూగుల్ మీట్ ద్వారా సమస్యలను వివరించి పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో మహబూబాబాద్ రెవిన్యూ డివిజనల్ అధికారిణి కృష్ణవేణి, జిల్లా పరిషత్ సీఈవో పురుషోత్తం, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి మధుసూదన రాజు, అన్ని విభాగాల జిల్లా అధికారులు, పర్యవేక్షకులు మదన్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి చర్యలు

**పార్వతీపురం, ఏప్రిల్ 27 పల్లె వెలుగు**

జిల్లాలో 263 అంగన్‌వాడీ పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినట్టు మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. సోమవారం పార్వతీపురంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.(వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న మంత్రి సంధ్యారాణి జిల్లాలో 263 అంగన్‌వాడీ పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినట్టు మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. సోమవారం పార్వతీపురంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె విలేఖర్లతో మాట్లాడుతూ.. వందేళ్లు పూర్తి చేసుకున్న ఆలయంలో స్వామివారికి పూజలు నిర్వహించడం తన పూర్వజన్మ సుకృతమన్నారు. ఆలయ అభివృద్ధికికి సహకరిస్తానని చెప్పారు. మినీ సెంటర్లను ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేశామని, అందులో పనిచేసిన ఆయాలంతా కార్యకర్తలుగా బాధ్యతలు చేపట్టారని గుర్తు చేశారు. జిల్లాలోని బలిజిపేట, సాలూరు, భామిని, పాలకొండ, కొమరాడ ప్రాజెక్టుల పరిధిలో 31 పోస్టులు ,పార్వతీపురం ఐటీడీఏ పరిధిలో ఉన్న భద్రగిరి, పాచిపెంట, పార్వతీపురం, కురుపాం, కొమరాడ ప్రాజెక్టుల పరిధిలో 175 పోస్టులు భర్తీ చేస్తున్నట్టు మంత్రి చెప్పారు.కమిటీల ఆధ్వర్యంలో..నిబంధనల ప్రకారం.. అంగన్‌వాడీ పోస్టులను ఆగ్రామానికి చెందిన కోడళ్లకు మొదటి ప్రాధాన్యం ఇచ్చి భర్తీ చేయనున్నారు. ఇందుకోసం మూడు కమిటీలు ఏర్పాటు కానున్నాయి. బలిజిపేట, సాలూరు, భామిని, పాలకొండ,



కొమరాడ మండలాలకు సంబంధించి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి కమిటీకి చైర్మన్‌గా వ్యవహరిస్తారు. భద్రగిరి, పాచిపెంట, పార్వతీపురం, సాలూరు, కొమరాడ, కురపాం మండలాలకు సంబంధించి పార్వతీపురం ఐటీడీఏ పీవో చైర్మన్‌గా వ్యవహ రిస్తారు. సీతంపేట పరిధిలో అక్కడి ఐటీడీఏ పీవో చైర్మన్‌గా ఉంటారు. కాగా పోస్టులు భర్తీకి సంబంధించి మే 14 వరకు దరఖాస్తుల స్వీకరించనున్నారు.

# శాసనసభ ప్రాంగణం ఆధునికీకరణకు వేగం

**పార్లమెంట్ తరహా సెంట్రల్ హాల్ ఏర్పాటు నిర్ణయం**

**సభ్యుల గౌరవం, గోప్యతకు ప్రాధాన్యత**

**భద్రత, సౌకర్యాల సమగ్ర బలోపేతం**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్, ఏప్రిల్ 27 పల్లె వెలుగు**

తెలంగాణ శాసనసభ ప్రాంగణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసి, దేశ స్థాయి ప్రమాణాలకు తీసుకెళ్లే దిశగా ప్రభుత్వం కీలక చర్యలు ప్రారంభించింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శాసనసభ ప్రాంగణంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై అధికారులతో విస్తృత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొని ప్రణాళికలపై చర్చించారు. శాసనసభ ప్రాంగణం సభ్యుల గౌరవాన్ని ప్రతిబింబించేలా ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషించే ప్రజాప్రతినిధులకు తగిన వాతావరణం కల్పించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. సమావేశాల సమయంలో సభ్యులకు గోప్యత ఉండేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. అలాగే పార్లమెంట్ తరహాలో సెంట్రల్ హాల్ ఏర్పాటు చేయడం ద్వారా సభ్యుల మధ్య చర్చలు, పరస్పర సంభాషణలకు అనువైన వేదిక కల్పించాలని ఆదేశించారు. ఈ సెంట్రల్ హాల్‌ను రాబోయే సమావేశాల నాటికి సిద్ధం చేయాలని అధికారులకు గడువు నిర్దేశించారు. సభ్యుల సౌకర్యాలను మరింత మెరుగుపరిచే లక్ష్యంతో ప్రత్యేక మెంబర్స్ క్లబ్ ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. సభ్యులు విశ్రాంతి తీసుకునేలా, సమావేశాలకు సిద్ధమయ్యేలా, పరస్పరం చర్చించుకునేలా ఈ క్లబ్ ఉపయోగపడాలని తెలిపారు. అలాగే ప్రస్తుత శాసనసభ భవనం, పాత మండలి భవనాల వారసత్వ విలువను కాపాడుతూ అభివృద్ధి పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఈ నిర్మాణాలకు ఎలాంటి నష్టం కలగకుండా అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. సభ్యుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రాంగణంలో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని సూచించారు. క్రీడలకు అవసరమైన సదుపాయాలు కల్పించడం ద్వారా సభ్యులు శారీరకంగా చురుకుగా ఉండేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. పనిబరువు మధ్య విశ్రాంతి, ఆరోగ్య సంరక్షణకు అనుకూల వాతావరణం అవసరమని సీఎం అభిప్రాయపడ్డారు.



భద్రతా పరంగా శాసనసభ ప్రాంగణాన్ని మరింత పటిష్టం చేయాలని సీఎం ప్రత్యేకంగా ఆదేశించారు. ఆధునిక సాంకేతికత ఆధారంగా సీసీ కెమెరాలు, ప్రవేశ నియంత్రణ వ్యవస్థలు, భద్రతా తనిఖీలను మరింత కట్టుదిట్టం చేయాలని సూచించారు. ప్రజాప్రతినిధుల భద్రతకు ఎలాంటి లోపాలు ఉండకూడదని స్పష్టం చేశారు. అలాగే సందర్శకుల ప్రవేశంపై కట్టుదిట్టమైన నియంత్రణ ఉండాలని చెప్పారు. ప్రాంగణంలో చేపట్టే అభివృద్ధి పనులు సమయానికి పూర్తయ్యేలా అధికారులు కార్యాచరణ రూపొందించాలని సీఎం ఆదేశించారు. ప్రతి అంశాన్ని పర్యవేక్షిస్తూ నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. శాసనసభ ప్రాంగణం దేశంలోని అత్యుత్తమ ప్రాంగణాల్లో ఒకటిగా నిలవాలని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.

# ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం ప్రమాణ స్వీకారం

గవర్నర్ కోటాలో నామినేషన్ ద్వారా కీలక మార్పులు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కార్యక్రమం

రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్న వేడుక





హైదరాబాద్, ఏప్రిల్ 27 పల్లె వెలుగు

తెలంగాణ రాజకీయాల్లో ప్రాధాన్యత కలిగిన పరిణామంగా మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్, ప్రముఖ సామాజికవేత్త ప్రొఫెసర్ కోదండరాం శాసనమండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నామినేట్ అయిన వీరికి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తన చాంబర్‌లో అధికారికంగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్వయంగా హాజరై కొత్త సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో పాల్గొనడం ద్వారా ప్రభుత్వం ఈ నియామకాలకు ఇచ్చిన ప్రాధాన్యత స్పష్టమైంది. గవర్నర్ కోటాలో జరిగిన ఈ నియామకాలు శాసనమండలి రాజకీయ సమీకరణాల్లో కీలక మార్పులకు దారితీసే అవకాశముందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ సందర్భంగా మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, డాక్టర్ వివేక్ వెంకటస్వామి పాల్గొని కొత్త ఎమ్మెల్సీలకు అభినందనలు తెలిపారు. అలాగే శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇతర ప్రజాప్రతినిధుల్లో ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్‌లు, పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కూడా హాజరై అభినందనలు తెలిపారు. ఈ వేడుక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రమాణ స్వీకారం అనంతరం అజారుద్దీన్, కోదండరాం తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ముఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారిస్తామని, శాసనమండలిలో ప్రజల వాణిగా నిలుస్తామని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, అభివృద్ధి అంశాలపై మరింతగా పనిచేయాలని సంకల్పం వ్యక్తం చేశారు ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం తెలంగాణ రాజకీయాల్లో ఒక ముఖ్య ఘట్టంగా నిలిచింది. గవర్నర్ కోటాలో జరిగిన ఈ నియామకాలు ప్రభుత్వానికి శాసనమండలిలో మరింత బలం చేకూర్చే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు. భవిష్యత్తులో విధానాల అమలు, చర్చల్లో ఈ సభ్యుల పాత్ర కీలకంగా ఉండబోతోందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# ఉద్యమం నుంచి అధికారానికి ప్రయాణం గుర్తు

బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ సందేశం

రాష్ట్ర రక్షణకు పునరంకితం కావాలని పిలుపు

హైదరాబాద్, ఏప్రిల్ 27 పల్లె వెలుగు



బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కీలక సందేశం ఇచ్చారు. ఉద్యమ పార్టీగా ఢిల్లీ మెడలు వంచించి తెలంగాణ సాధించిన కీర్తి తమదేనని, అధికారంలో పదేళ్లపాటు రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించిన ఘనత కూడా తమదేనని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రధాన ప్రతిపక్షంగా కోట్లాది ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. తెలంగాణ స్వీయ రాజకీయ అస్థిత్వానికి ప్రతీకగా గులాబీ జెండా నిలుస్తుందని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ప్రజలతో విడదీయలేని బంధాన్ని ఈ జెండా సూచిస్తుందని చెప్పారు. క్షేత్రస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నిస్వార్థంగా పనిచేస్తున్న పార్టీ కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో సాగిన రెండున్నర దశాబ్దాల ప్రయాణం చారిత్రాత్మకమని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రతి పోరాటం, ప్రతి మలుపు తెలంగాణ చరిత్రలో చెరగని గుర్తుగా నిలిచిందన్నారు. త్యాగాలు, బలిదానాలతో సాధించిన తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదేనని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్ర పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేసిన కేటీఆర్, తెలంగాణ విధ్వంసం దిశగా వెళ్తోందని విమర్శించారు. ఈ నేపథ్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మరోసారి ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం తిరిగి పోరాటానికి సిద్ధం కావాలని సూచించారు. తెలంగాణ రక్షణ కోసం మరోసారి తెగించి పోరాడాల్సిన అవసరం ఉందని కేటీఆర్ అన్నారు. ప్రజల ఆశయాలను కాపాడే బాధ్యత పార్టీపై ఉందని, అందరూ ఐక్యంగా ముందుకు రావాలని కోరారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడు పునరంకితం కావాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

# జర్నలిస్టుల సమస్యలపై నిరంతర సమరం చేసేది టీయూడబ్ల్యూజే (ఐజేయు)

సూర్యాపేట ఏప్రిల్ 27 పల్లె వెలుగు

నేటి నుండి జిల్లావ్యాప్తంగా టీయూడబ్ల్యూజే (ఐజేయు) సభ్యత్వ క్యాంపెయిన్ మంగళవారం ఉదయం 8 గంటలకు సూర్యాపేట జిల్లా కేంద్రంలో యూనియన్ సభ్యత్వాల ప్రారంభం టి యు డబ్ల్యు జే ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు చలసాని శ్రీనివాసరావు, టీయూడబ్ల్యూజే (ఐజేయు)జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు కోల నాగేశ్వరరావు, డాక్టర్ కృష్ణ బంటు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ అనుబంధం) యూనియన్ సభ్యత్వాల ప్రారంభ కార్యక్రమం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఉదయం 8 గంటలకు ప్రారంభం అవుతుందని, సభ్యత్వం తీసుకునే జర్నలిస్టులందరూ సకాలంలో హాజరుకావాలని టి యు డబ్ల్యు జే (ఐజేయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు చలసాని శ్రీనివాసరావు, టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు కోల నాగేశ్వరరావు, టి యు డబ్ల్యు జే (ఐజేయు) సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు డాక్టర్ కృష్ణ బంటు లు తెలిపారు. సోమవారం వారు సూర్యాపేట జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ మంగళవారం ఉదయం 8 గంటలకు సూర్యాపేట టీవీఎస్ షోరూం పక్కన ఆర్కే టవర్స్ వద్ద (చలసాని శ్రీనివాసరావు కార్యాలయం) సభ్యత్వాల ప్రారంభ కార్యక్రమం జరుగుతుందని వివరించారు. టీయూడబ్ల్యూజే ఐజేయు నిరంతరం జర్నలిస్టుల సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని వెల్లడించారు. 1956లో ఏర్పడ్డ తమ యూనియన్ దేశంలోనే అతిపెద్ద యూనియన్ అని, 90 శాతం మంది జర్నలిస్టులకు ప్రాతినిధ్యం వహిస్తున్నామని, దేశంలోని అన్ని రాష్ట్రాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో కూడా తమ యూనియన్ అనుబంధ శాఖలు పనిచేస్తున్నాయని తెలిపారు. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్, యూనియన్ సలహాదారులు కే శ్రీనివాస్ రెడ్డి, యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు విరహత్ అలీ, రామ్ నారాయణ, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు కొణిజేటి సత్యనారాయణ మార్గదర్శకత్వంలో జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల విషయంలో రాజీలేని పోరు కొనసాగుతూనే ఉందన్నారు. మీడియా అకాడమీ ఆఫ్ తెలంగాణ తరఫున జర్నలిస్టులకు శిక్షణ కార్యక్రమాలు జిల్లాలో ఏర్పాటు చేస్తున్నామని, ఇందుకు గాను ఇటీవల మీడియా అకాడమీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డిని సంప్రదించి వివరించగా సానుకూలంగా స్పందించి శిక్షణా తరగతులకు అనుమతి ఇచ్చిన విషయాన్ని వారు గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల మీడియా అక్రిడిటేషన్ కమిటీలలో టి యు డబ్ల్యు జే ఐజేయు లకు చెందిన జర్నలిస్టులే అత్యధిక శాతం కమిటీ సభ్యులుగా ఉన్నారని, ఇది తమ యూనియన్ సాధించిన మరొక ఘనత అని వారు పేర్కొన్నారు. అర్హులైన జర్నలిస్టులు అందరికీ



అక్రిడిటేషన్ అందేలాగా తమ యూనియన్ తక్షణ పకడ్బందీ చర్యలు చేపట్టిందన్నారు. జర్నలిస్టుల పక్షపాతిగా ముద్రపడ్డ తమ యూనియన్ లో సభ్యత్వం కావాలనుకునేవారు జిల్లా, నియోజకవర్గ, మండలాల యూనియన్ బాధ్యులను సభ్యత్వం కోసం సంప్రదించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈసారి మరింత ఉరకలేసే ఉత్సాహంతో, జర్నలిస్టు మిత్రుల సహకారంతో సభ్యత్వాలను ముమ్మరంగా పూర్తి చేసి రాష్ట్రంలోనే సూర్యాపేట జిల్లాకు ప్రథమ స్థానం వచ్చేలాగా కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. అన్ని మండలాలకు సభ్యత్వ పుస్తకాలను మంగళవారం పంపిణీ చేయనున్నట్టు వారు తెలిపారు. చాలా కాలానికి యూనియన్ రాష్ట్ర నాయకత్వం సభ్యత్వాలు ఇవ్వాలని నిశ్చయించిందని, ఈ అవకాశాన్ని ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్, వెబ్, యూట్యూబ్, సోషల్ మీడియా, పక్ష పత్రికలు, మాస పత్రికలు జర్నలిస్టు మిత్రులందరు సద్వినియోగం చేసుకోవాలని చలసాని శ్రీనివాసరావు, కోల నాగేశ్వరరావు, డాక్టర్ కృష్ణ బంటు కోరారు.

# శ్రీకాకుళం అభివృద్ధికి సహకరించాలి


అరసవల్లి, ఏప్రిల్ 27



శ్రీకాకుళం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే గొండు శంకర్ కోరారు. ఈ మేరకు సోమవారం ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌కు వినతిపత్రం అందించారు. శ్రీకూర్మం, అరసవల్లి ఆలయాలకు ప్రత్యేక నిధులు కళింగపట్నం–పార్వతీపురం మార్గానికి ఎన్‌హెచ్–5 హోదా కేంద్రమంత్రి సమక్షంలో ఉపరాష్ట్రపతికి ఎమ్మెల్యే గొండు శంకర్ వినతి శ్రీకాకుళం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే గొండు శంకర్ కోరారు. ఈ మేరకు సోమవారం ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌కు వినతిపత్రం అందించారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు స్వగృహంలో ఉప రాష్ట్రపతిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే నియో జకవర్గానికి సంబంధించిన మూడు కీలక అంశాలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఆలయాల అభివృద్ధికి చర్యలు తీసుకోండి చారిత్రక ప్రసిద్ధి కలిగిన శ్రీకూర్మనాథ స్వామి ఆలయ సమగ్రాభివృద్ధి, వారసత్వ సంపద పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. దేశం లోనే కూర్మావతారానికి ఏకైక, అరుదైన ఆలయంగా దీనికి విశేష ప్రాముఖ్యత ఉందని, అయితే మౌలిక సదుపా యాల లేమితో భక్తులు ఇబ్బందులు పడుతున్నా రని వివరించారు. ఆలయ ప్రాచీన వైభవాన్ని కాపాడు తూనే, వసతి, పారిశుధ్యం, రవాణా సౌకర్యాలను మెరుగుపరి చేందుకు ప్రత్యేక నిధులు మంజూరు చేయించా లన్నా రు. అలాగే అరసవల్లి సూర్య నారాయణ స్వామి వారి ఆలయాన్ని కేంద్ర ప్రభుత్వ 'ప్రసాద్' పథకంలో చేర్చా లని విజ్ఞప్తి చేశారు.

# పాకిస్థాన్‌ను ముంచిన మతమౌఢ్యం

మతాన్ని కేంద్రంగా చేసుకుని పరిపాలిస్తే ఒక దేశం ఏ విధంగా వెనుకబడిపోతుందనేది పాకిస్థాన్‌ను పరిశీలిస్తే అవగతమవుతుంది. మత ప్రాతిపదికన ఏర్పడిన దేశమది.. మతాన్ని కేంద్రంగా చేసుకుని పరిపాలిస్తే ఒక దేశం ఏ విధంగా వెనుకబడిపోతుందనేది పాకిస్థాన్‌ను పరిశీలిస్తే అవగతమవుతుంది. మత ప్రాతిపదికన ఏర్పడిన దేశమది. తొలి నుంచీ అనుసరించిన మత ప్రేరిత విధానాల వల్ల పాకిస్థాన్ అన్ని రంగాలలో వెనుకబడి పోయింది. ఇటీవల ఖతర్ పర్యటన నుంచి స్వదేశానికి తిరిగి వెళ్ళిన పాకిస్థాన్ ప్రధాని షహెబాజ్ షరీఫ్ 'తాము 75 ఏళ్ళుగా బిక్షాటన చేస్తున్నట్లు' వాపోయారు. 1947లో స్వతంత్ర దేశంగా ఆవిర్భవించినప్పుడు పాకిస్థాన్‌కు వ్యవసాయమే ప్రధాన ఆదాయవనరు. పాకిస్థాన్ భౌగోళికంగా భారత్ కంటే చిన్న దేశమే అయినప్పటికీ సమృద్ధ జలవనరులు, సారవంతమైన సాగు భూములకు నెలవైన పంజాబ్ కారణాన పాక్ ఆర్థిక స్థితిగతులు మెరుగ్గా ఉండేవి. అవిభక్త భారత్ విభజన నాటికి ఉన్న 921 ప్రధాన పరిశ్రమలలో కేవలం 34 మాత్రమే పాక్‌కు దక్కాయి. అవి కూడా ప్రధానంగా బెంగాల్‌లోని జనపనార పరిశ్రమలు మాత్రమే. 1950లో పాకిస్థాన్ తలసరి ఆదాయం 1268 డాలర్లు. ఇది అప్పట్లో భారత్ తలసరి ఆదాయం కంటే దాదాపు రెండు రెట్లు అధికం. అయితే



కశ్మీర్‌ను స్వాయత్తం చేసుకోవడమే పాక్ జాతీయ రాజకీయాల ప్రధాన లక్ష్యమయింది. ఆ లక్ష్య సాధనకై భారత్‌కు వ్యతిరేకంగా యుద్ధాలకు తెగబడింది. ఈ యుద్ధాలు, రాజకీయాల వల్ల పౌర, సైనిక పాలకులు పలు విధాల ప్రయోజనాలు పొందారు. అయితే దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లడంలో విఫలమయ్యారు. దేశాన్ని అత్యధిక కాలం ఏలిన సైనికాధికారులు ఇస్లామిక్ భావజాలంతో కశ్మీర్‌ను బూచిగా చూపి పంజాబీలు, సింధీలు, బలూచీలు, పఠాన్లు, మహాజీర్లుగా విడిపోయిన దేశాన్ని ఒక్కటిగా నిలబెట్టారు. అయితే దానితో పాటు దేశ బడ్జెట్ కేటాయింపుల్లో సింహభాగాన్ని రక్షణ శాఖకు దక్కించుకోవడంలో సఫలీకృతులయ్యారు. సోవియట్ యూనియన్, అమెరికా మధ్య ప్రచ్ఛన్న యుద్ధంలో పొరుగున ఉన్న అఫ్ఘానిస్థాన్ ఒక పావుగా మారింది. పాక్ సైన్యంలో స్వతహాగా అత్యధికులుగా ఉన్న పఠాన్ల అంశం, అఫ్ఘాన్ లోని పరిణామాలు సహజంగా ఇస్లామాబాద్‌కు అంతర్జాతీయంగా ఒక సముచిత పాత్రను కల్పించాయి. సోవియట్ ఎర్రసేనలను దెబ్బతీయడానికి అమెరికా జిహాద్‌ను ప్రోత్సహించి పాకిస్థాన్‌కు అన్ని రకాలుగా అండగా నిలిచింది. జనరల్ జియా ఉల్ హఖ్ హయాంలో ఈ జిహాద్ ఉగ్రవాదం పరాకాష్ఠకు చేరుకుంది. అమెరికా మద్దతుతో ఇస్లామాబాద్ పాలకులు ఆడింది ఆట పాడింది పాట అయింది. ఇదే సమయంలో పాక్ పాలకులు తాము అనుసరిస్తున్న మత ప్రేరిత భావజాలానికే మరింతగా నిబద్ధమయ్యారు. సోవియట్ యూనియన్ కుప్పకూలిన తర్వాత జిహాద్ నుంచి అమెరికా వైదొలిగినా ఆ భావజాలం మాత్రం అదే విధంగా పాక్ రాజకీయాలు, సమాజంలోనూ దృఢంగా ఉండిపోయింది. విద్య, మౌలిక వసతుల అభివృద్ధిలోనే కాదు అన్నింటా దేశ పురోగతి క్రమేణా కుంటుపడిపోయింది. విద్యార్థులకు నవీన, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే అంశాల కంటే మధ్య యుగం నాటి ముస్లిం రాజుల యుద్ధాలు వగైరా గూర్చి ఎక్కువగా బోధిస్తారు. నాణ్యమైన విద్యాలేమి కారణాన అక్కడి యువత విదేశీ ఉద్యోగ విపణిలో అవకాశాలను అందుకోలేకపోతోంది.

# ఆర్టీసీ కార్మికుల గౌరవాన్ని కాపాడుతున్న ప్రభుత్వం

పల్లె వెలుగు ఏప్రిల్ 27

ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి కార్మికుల గౌరవాన్ని కాపాడుతున్నాడని వేములవాడ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.

వేములవాడ నుంచి భద్రాచలం వరకు నూతన బస్ సర్వీసులను సోమవారం(భద్రాచలం బస్సు సర్వీసును ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి కార్మికుల గౌరవాన్ని కాపాడుతున్నాడని వేములవాడ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ నుంచి భద్రాచలం వరకు నూతన బస్ సర్వీసులను సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హజరైన విప్ జెండా ఊపి నూతన బస్సు సర్వీసులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆది శ్రీనివాస్



ముందుగా ఇటీవల ఆర్టీసీ కార్మికులు సమ్మె సందర్భంగా మృతి చెందిన శంకర్ గౌడ్ మరణం పట్ల సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజన్న క్షేత్రం నుంచి నూతన బస్ సర్వీసులు ప్రారంభం చేసుకోవడం శుభపరిణామం అన్నారు. ఇటీవల శ్రీశైలంకు నూతన బస్ సర్వీసులు ప్రారంభం చేసుకున్నామని గుర్తు చేశారు. త్వరలోనే బాసరకు నూతన బస్ సర్వీస్ ప్రారంభం కానున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఆర్టీసీ కార్మకులు సమ్మె జరిగినప్పుడు వారి సమస్యను వారి జీవితంగా చూస్తే, మరి కొందరు రాజకీయ కోణంలో చూస్తూ రాజకీయం చేశారని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 56 రోజుల సమ్మె చేస్తే వారిని సెల్ఫ్ డిస్మిస్ చేస్తామని బెదిరించిందని గుర్తు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ కార్మికుల సమస్యలను కేవలం మూడు రోజుల్లోనే ముగింపు పలికారని గుర్తుచేశారు. సమావేశంలో ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కౌన్సిలర్లు ఐల శ్రీనివాస్, తూం మధు, కొండ రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

పల్లె వెలుగు ఏప్రిల్ 27

ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కా రమే లక్ష్యంగా ప్రతి సోమవారం గ్రీవెన్స్‌డే చేపట్టినట్లు ఎస్పీ మహేష్ బీగీతే తెలిపారు. సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజల సమస్యలను వింటున్న జిల్లా ఎస్పీ సిరిసిల్ల అర్బన్, ఏప్రిల్ 27 (ఆరొౖధజ్యోతి): ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కా రమే లక్ష్యంగా ప్రతి సోమవారం గ్రీవెన్స్‌డే చేపట్టినట్లు ఎస్పీ మహేష్ బీగీతే తెలిపారు. సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భాధితుల నుంచి



36 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్‌స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు స్వీకరించారు. అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్‌శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్‌డేలో వచ్చిన ఫిర్యాదులు ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించాలన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని జిల్లాఎస్పీ తెలిపారు.

# కటింగ్‌లు లేకుండా ధాన్యం కొనుగోళ్లు

సుల్తానాబాద్, ఏప్రిల్ 27

రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారుల పాలు కాకుండా చేస్తూ కిలో కటింగ్ లేకుండా కొనుగోళ్లు చేస్తోంది పెద్దపల్లి నియోజకవర్గంలోనే అని ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు అన్నారు. రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారుల పాలు కాకుండా చేస్తూ కిలో కటింగ్ లేకుండా కొనుగోళ్లు చేస్తోంది పెద్దపల్లి నియోజకవర్గంలోనే అని ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు అన్నారు. నారాయణరావుపల్లి, గొల్లపల్లి, సాంబయ్యపల్లి, దుబ్బపల్లి, ఐతురాజుపల్లి, గర్రెపల్లి, బొంతకుంటపల్లి తదితర గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం



కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతు రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా రైతులకు చేసేందుకు ఎలాంటి కటింగ్‌లు లేకుండా మిల్లర్ల నుంచి కేంద్రాల నిర్వాహకుల నుంచి రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోళ్లు జరిపిస్తున్నట్లు వివరించారు. మండలంలో ఇప్పటి వరకు రూ.16 కోట్ల బోనస్ రైతులకు ఇచ్చామన్నారు. గతంలో పది నుంచి పదిహేను కిలలో మేరకూ కటింగ్‌లు చేసిన చరిత్ర ఉందని గుర్తుచేశారు. ప్రభుత్వ నిబంధనల మేరకు తేమ శాతం వచ్చేలా రైతులు చూసుకోవాలని, వర్షాలు వచ్చినా ఇబ్బంది లేకుండా అధికారులు అందుబాటులో ఉంటూ కవర్లు ఇస్తారన్నారు. అవసరమైన గన్నీ సంచులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు,ఆయా గ్రామాల సర్పంచులు, వ్యవసాయ అధికారి, కిసాన్ సెల్ అధ్యక్షులు పన్నాల రాములు, చిలుక సతీష్, కల్లెపల్లి జానీ, పడాల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పరిశోధనా భూముల జోలికి రాకండి

పల్లె వెలుగు ఏప్రిల్ 27

నేటి అభివృద్ధి వేగం వ్యవసాయ పరిశోధనా సంస్థల భూముల పాలిట సమస్యగా మారుతున్నది. పాలకులు, అధికారులు అందరూ వ్యవసాయ పరిశోధనా క్షేత్రాలను భూములుగా మాత్రమే పరిగణిస్తూ వాటిని. నేటి అభివృద్ధి వేగం వ్యవసాయ పరిశోధనా సంస్థల భూముల పాలిట సమస్యగా మారుతున్నది. పాలకులు, అధికారులు అందరూ వ్యవసాయ పరిశోధనా క్షేత్రాలను భూములుగా మాత్రమే పరిగణిస్తూ వాటిని ఇతరత్రా అవసరాలకు వాడేందుకు సిద్ధమవుతున్నారు. పలు సందర్భాల్లో తాత్కాలిక ప్రయోజనం కోసం ఈ భూములను బలవంతంగానే తీసుకుంటున్నారు. బాపట్ల, రాజేంద్రనగర్, మారుటేరు, జగిత్యాల, నంద్యాల, కరీంనగర్, అనకాపల్లి, రుద్రూరు, తిరుపతి, నంద్యాల, రాగోలు, కూనారాం, సంగారెడ్డి, మల్లేపల్లి... ఇలా ఎన్నో ప్రాంతాలలోని పరిశోధనా క్షేత్రాలలో జరిగిన పరిశోధనలు, అక్కడ శోధించి సాధించిన పద్ధతులు, అభివృద్ధి అయిన వంగడాల ద్వారా ఎంతో సామాజిక అభివృద్ధి జరిగింది. ఉదాహరణకు బాపట్ల పరిశోధన కేంద్రం నుంచి వచ్చిన దీూ 5204 గురించి ప్రపంచం అంతా




తెలుసు. దీనిని ప్రామాణికంగా చేసుకుని రాజేంద్రనగర్ వారు తెచ్చిన డయాబెటిక్ రకం ఎంతో ప్రసిద్ధి పొందింది. ఇలా చెప్పుకుంటూపోతే ప్రతి పంటలోనూ ఈ వ్యవసాయ పరిశోధనా క్షేత్రాలు కాలానుగుణంగా రైతులోకానికి అందించిన వంగడాలు ఎన్నో ఉన్నాయి. వాణిజ్యపరంగా సాగుచేసే పత్తి, పసుపు, మిరప, చెరకు పంటలేగాక, కొబ్బరి, మామిడి, నిమ్మ, నేరేడు, జామ, అరటి, సీతాఫలం పండ్లలో కూడా ఈ క్షేత్రాలు మంచి ఫలితాలు అందించాయి. కానీ ఈ పరిశోధనా క్షేత్రాలకు చెందిన భూములను ప్రభుత్వాలు సాధారణ భూమిగా పరిగణిస్తూ కొందరు అధికార బలంతో చాలా సులువుగా ఆధీనపరచుకొని ఇతరత్రా సేవలకు వాటిని వినియోగిస్తున్నారు. భూముల ధరలకు రెక్కలు వచ్చిన ప్రాంతాల్లో వీటిని కేవలం రియల్ ఎస్టేట్ కోణంలోనే చూస్తున్నారు. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా అభివృద్ధి చేసిన ఔషధ వనాలు పోయాయి. దశాబ్దాల తరబడి శ్రమించి, కోట్లాది రూపాయలు వెచ్చించి రూపొందించిన జీవ వైవిధ్య పార్క్ నేలమట్టం అయింది. కారణాలు ఏవైనా ఒక్కో పరిశోధన క్షేత్రం తన ఉనికిని కోల్పోతూ రావటం బాధాకరం. ఇప్పుడు సరికొత్తగా 5204 వరి వంగడం పురుడుపోసుకున్న భూముల్లో బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని నిర్మిస్తున్నామంటూ బోర్డు పెట్టారు. పాలకులు, అధికారులు అధికారంతో కాకుండా రైతు నేస్తాలుగా ఆలోచించాలి. మీరు నిర్మించే భవనాలు జీవం లేని కట్టడాలు. కానీ వీటి కోసం మీరు తీసుకునే వ్యవసాయ కళాశాల, విశ్వవిద్యాలయం, పరిశోధనా క్షేత్రాల భూములు కేవలం భూములు కావు. అవి జాతి జీవన రహదారులు.దేశం ఇంతవరకు సాధించిన ఆహార భద్రత, వ్యవసాయరంగంలో సాధించిన స్వయం పోషకత్వం ఈ భూముల్లో జరిగిన పరిశోధనల సారంతోనే సుసాధ్యమయింది. మరోవైపు, పెరుగుతున్న జనాభాకు సరిపడా తిండి గింజల ఉత్పత్తి జరగాలి. ఆహార భద్రతతో పాటు పోషకాహార భద్రతా కావాలి.

# సంపాదకీయం

## చెర్నోబిల్ పాఠం



నలభై ఏళ్ల క్రితం సంభవించిన చెర్నోబిల్ అణువిపత్తు ఇప్పటికీ అనేక స్థానిక ఆందోళనలకు ప్రేరణగా ఉంది. ఆ దుర్ఘటన ప్రపంచ పౌరసమాజాన్ని ఎంతగానో క్రియాశీలం చేసింది. పర్యావరణ ఉద్యమాలను..నలభై ఏళ్ల క్రితం సంభవించిన చెర్నోబిల్ అణువిపత్తు ఇప్పటికీ అనేక స్థానిక ఆందోళనలకు ప్రేరణగా ఉంది. ఆ దుర్ఘటన ప్రపంచ పౌరసమాజాన్ని ఎంతగానో క్రియాశీలం చేసింది. పర్యావరణ ఉద్యమాలను ఉధృతం చేసింది. ప్రభుత్వాల ఏకపక్ష నిర్ణయాలనూ, నియంతృత్వ విధానాలనూ సవాల్ చేసేందుకు సామాన్యులను తెగించేలా చేస్తోంది. ఉక్రెయిన్‌లోని చెర్నోబిల్ అణు విద్యుత్కేంద్రంలో 1986 ఏప్రిల్ 25 అర్ధరాత్రి దాటిన తరువాత సంభవించిన ప్రమాదం ప్రపంచ పౌర అణుశక్తి చరిత్రలో వాటిల్లిన మహా ఘోర విపత్తు. తక్షణ మరణాల సంఖ్య ఏమంత ఎక్కువగా లేకపోయినప్పటికీ దాని దీర్ఘకాలిక ప్రభావాలు లక్షలాది మందిని ప్రభావితం చేశాయి, వర్తమాన తరాలను ఇంకా వెంటాడుతూనే ఉన్నాయి. మిఖాయిల్ గోర్బచెవ్ సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ సారథ్యాన్ని చేపట్టి గ్లాస్ నోస్త్ (దాపరికం లేని జవాబుదారీతనం) పెరిస్త్రోయికా (పునర్నిర్మాణం) విధానాలకు నాంది పలికిన తొలిరోజుల్లో ఈ అణు ప్రమాదం సంభవించింది. అయినా సోవియట్ పాలకుల బాధ్యతారాహిత్యం, పాలనా వ్యవహారాల్లో దాపరికం, అహంకారపూరిత నిర్లక్ష్యం, మరింత స్పష్టంగా చెప్పాలంటే సోవియట్ వ్యవస్థల వైఫల్యానికి పరాకాష్ఠగా చెర్నోబిల్ విషాదం నిలిచిపోయింది. ఈ దుర్ఘటనే అంతిమంగా సోవియట్ యూనియన్ విచ్ఛిన్నాన్ని వేగవంతం చేసిందని గోర్బచెవ్ ఒప్పుకున్నారు. చెర్నోబిల్ ఘటనతో అణుశక్తి పట్ల ప్రజల్లో ప్రబలిన వ్యతిరేకత, ప్రభుత్వాల విముఖత ఇప్పుడు అంతగా లేకపోవడం కాల మహిమగా భావించాలి. నిజానికి అణు ఇంధన రంగంలో ప్రస్తుత పరిస్థితిని 'అణు పునరుజ్జీవం'గా అభివర్ణిస్తున్నారు. వర్తమాన భౌగోళిక రాజకీయాలు, పశ్చిమాసియాలో యుద్ధం, ఇంధన భద్రత కొరవడడం తదితర కారణాల మూలంగా అనేక దేశాలు మళ్లీ అణు విద్యుదుత్పాదన వైపు మొగ్గు చూపుతున్నాయి. అధునాతన అణు సాంకేతికతలు అభివృద్ధి చెందడం కూడా ఇందుకు విశేషంగా దోహదం చేస్తోంది. ప్రస్తుతం 31 దేశాల్లో 400 అణురియాక్టర్లు పనిచేస్తున్నాయి. మరో 70 నిర్మాణంలో ఉన్నాయి. అణు విద్యుదుత్పాదన అనివార్యమయినప్పటికీ చెర్నోబిల్ ప్రమాద పాఠాలు విస్మరించలేనివి. అణు విద్యుదుత్పాదనలో ఉన్న ప్రమాదాలను గుర్తించి, వాటిని నిరోధించేందుకు నిరంతర జాగరూకత చూపడం చాలా ముఖ్యం. మరీ ముఖ్యంగా అణు సాంకేతికతల విషయంలో ప్రజలను తప్పనిసరిగా విశ్వాసంలోకి తీసుకోవాలని చెర్నోబిల్ చాటిన నిజాన్ని ప్రభుత్వాలు ఎట్టి పరిస్థితులలోను మరువకూడదు. చెర్నోబిల్ ముగిసిన దుర్ఘటనకాదు. కొనసాగుతోన్న సవాల్; ప్రస్తుత తరమూ, ముందు తరాలవారూ ఎదర్కోవల్సిన పెను సవాల్ అది. అణు విద్యుదుత్పత్తి విషయంలో 'ఏదైతే సవాలు అదేలే జవాబు' అన్న వైఖరితో మనం వ్యవహరించవలసి ఉన్నది.(చెర్నోబిల్ దుర్ఘటన భారత అణు భద్రతా విధానాలను ప్రభావితం చేసింది. అణుశక్తిపై భారత ప్రజల్లో వాస్తవిక అవగాహన ఏర్పడేందుకు తోడ్పడింది. అదే సమయంలో మన తొలితరం అణు రియాక్టర్లలో నిర్మాణ లోపాలు ఉన్నాయని నిపుణులు సమర్పించిన నివేదికలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్న వాస్తవమూ బహిర్గతమైంది. ఈ కారణంగానే కుడంకుళం అణు విద్యుత్కేంద్రం విషయంలో ప్రభుత్వ వివరణలను ప్రజలు విశ్వసించలేకపోయారు. తత్ఫలితంగా కుడంకుళంకు వ్యతిరేకంగా ఆందోళనలు ప్రజ్వరిల్లాయి. అణుశక్తిని ప్రోత్సహిస్తున్న ప్రభుత్వానికి, ప్రజల భద్రతను ఉపేక్షించకూడదని, జవాబుదారీతనంతో వ్యవహరించాలని డిమాండ్ చేస్తున్న పౌర సమాజ సంస్థలకు మధ్య ప్రయోజనకర సంభాషణకు అటువంటి ఆందోళనలు అత్యవసరం. చెర్నోబిల్ అణు విపత్తు తొట్ట తొలుత 'మానవ తప్పిదం' అని, అలాగే సాంకేతిక అహంకారం (అధునాతన సాంకేతికతలు ఎలాంటి సవాలునైనా గణనీయమైన ప్రతికూతలు లేకుండా పరిష్కరించగలవని అతిగా, ఆత్మవిశ్వాసంతో నమ్మడం), రాజకీయ వైఫల్యాల, వ్యవస్థాగత అసమర్థతల కలయికకు అదొక ప్రతీక అనే వాస్తవం కూడా విస్మరించలేనిది. సురక్షితంగా నిర్వహించటానికి అసాధారణ జాగ్రత్తలను తీసుకోవాలి. నవనవీన సాంకేతికతలను ప్రవేశపెట్టటానికి రాజకీయ దార్శనికత ఒక్కటే సరిపోదు. అధునాతన వ్యవస్థల్లో ఉత్పన్నమయ్యే సమస్యలను పరిష్కరించటానికి నైపుణ్యంతో కూడిన అవగాహనతో పాటు దాపరికాలు లేకుండా వ్యవహరించటం ప్రధాన భాగంగా ఉండి తీరాలి.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com